# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శనివారం 09 నవంబర్ 2024

Digital Edition




## అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేదా....

ప్రజా గొంతుక డెస్క్ అసెంబ్లీకి వెళ్లనివారు ఎవరైనా రాజీనామా చేయాల్సిందేనని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అసెంబ్లీకి వెళ్లనివారు ఎవరైనా రాజీనామా చేయాల్సిందేనని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వైకాపా ఎమ్మెల్యేలైనా రాజీనామా , చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. ఈ నెల 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదని వైకాపా అధినేత జగన్ ప్రకటించడంపై షర్మిల తీవ్రంగా స్పందించారు. మచిలీపట్నంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే పదవుల్లో ఉండటం ఎందుకని ప్రశ్నించారు. తమ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకుంటే అసెంబ్లీకి వెళ్లి ఏం మాట్లాడగలం అని జగన్ మాట్లాడిన విషయం తెలిసిందే. అసెంబ్లీకి వెళ్లకపోయినా.. రాష్ట్ర ప్రభుత్వాన్ని మీడియా సమావేశాల ద్వారా ప్రశ్నిస్తూనే ఉంటామని చెప్పారు. ఈ విషయంలో జగన్ తీరును షర్మిల తీవ్రంగా పరిగణించారు.



## సమగ్ర కుల సర్వేకు అందరుసహకరించాలి

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల సర్వేకు అందరూ సహకరించాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ విజ్ఞప్తి చేశారు. పార్టీలు రాజకీయ కోణంలో సర్వేను చూడొద్దన్నారు. బీసీ కమిషన్ కు సొంతగా అధికారయంత్రాంగం లేనందునే ఈ సర్వేను ఏదో ఒక ప్రభుత్వ శాఖకు అప్పగించాలని కోరామని.. తమ విజ్ఞప్తి మేరకే ప్రభుత్వం ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ కు సర్వే బాధ్యత అప్పగించిందన్నారు. ఎన్యూమరేటర్లు ఏ రోజు ఏ ఇంటికి వస్తారో ముందుగానే ఆయా కుటుంబాలకు సమాచారం ఇస్తారని తెలిపారు.ఎన్యూమరేటర్ల ద్వారా సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచడానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సర్వే అత్యంత కీలకమని.. భవిష్యత్ లో కల్పించబోయే పథకాలకు దీనిని ప్రమాణికంగా తీసుకుంటారన్నారు. ప్రజలు ఈ విషయం గమనించి ఎన్యూమరేటర్లకు అన్నిరకాల సహకరించాలని కోరారు.

## యాదాద్రి ఇక యాదగిరిగుట్ట





ప్రజా గొంతుక డెస్క్ యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామిని తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి దర్శించుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబసభ్యులతో కలిసి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎంకు అర్చకులు వేదాశీర్వచనం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.అంతకుముందు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లో యాదగిరిగుట్ట చేరుకున్న సీఎంకు మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని సీఎం దర్శించుకున్నారు.ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. యాదాద్రి జిల్లా పర్యటనలో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో సీఎం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు.

## మహిళల బట్టలు పురుషులు కుట్టకూడదు



ప్రజా గొంతుక డెస్క్ యూపీ మహిళా కమిషన్ యూపీ మహిళా కమిషన్ కీలక ప్రతిపాదనలు చేసింది. బ్యాడ్ టచ్' నుంచి మహిళలను రక్షించేందుకు మహిళల దుస్తులను పురుషులు కుట్టకూడదని కమిషన్ సూచించింది. యూపీ మహిళా కమిషన్ కీలక ప్రతిపాదనలు చేసింది. బ్యాడ్ టచ్' నుంచి మహిళలను రక్షించేందుకు మహిళల దుస్తులను పురుషులు కుట్టకూడదని కమిషన్ సూచించింది. స్త్రీల దుస్తుల కొలతలు మహిళల మాత్రమే తీసుకోవాలని ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపింది. స్త్రీలను రక్షించేందుకు ఈ చర్యలని ఉమె కమిషన్ సభ్యురాలు హిమానీ అగర్వాల్ తెలిపారు. మహిళా శిరోజాలను పురుషులు కత్తిరించకుండా, స్త్రీలే కత్తిరించేలా చర్యలు తీసుకోవాలని యూపీ సర్కార్ ప్రతిపాదించింది..ప్రస్తుతం తాము ప్రతిపాదనలు మాత్రమే చేశామని, త్వరలోనే వీటిని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించనున్నట్లు తెలిపారు. ఈ నిబంధనలను కఠినంగా అమలు చేసేందుకు చట్టం తీసుకొచ్చేలా యూపీ ప్రభుత్వాన్ని కోరనున్నట్లు పేర్కొన్నారు.

## పాతాళగంగలో సీ ప్లేన్ ట్రయల్ రన్



ప్రజా గొంతుక డెస్క్ టూరిజాన్ని అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తోంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. అందులో భాగంగా సీ ప్లేన్ టూరిజానికి శ్రీకారం చుట్టనుంది.. విజయవాడ – శ్రీశైలం మధ్య సీ ప్లేనన్ను నడిపేందుకు సిద్ధమైంది.. ఇక, దీనికి సంబంధించిన ట్రయల్ రన్ కొనసాగుతోంది.. నంద్యాల జిల్లాలోని శ్రీశైలం ప్రాజెక్టు పాతాళగంగలో సీ ప్లేన్ ట్రయల్ రన్ విజయవంతం అయ్యింది.. ట్రయల్ రన్ లో భాగంగా సేఫ్ గా నీటిపై ల్యాండ్ అయ్యింది సీ ప్లేన్.. ఇక, సీ ప్లేన్ ట్రయల్ రన్ ని దగ్గరుండి పరిశీలించారు నంద్యాల జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు.. కాగా, రేపు విజయవాడలో సీ ప్లేన్ను లాంఛనంగా ప్రారంభించనున్నారు

## సమోసాలు హాట్ టాపిక్





ప్రజా గొంతుక డెస్క్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు తినాల్సిన సమోసాలు ఆయన వద్దకు చేరకుండానే మాయమైపోయాయి. దీనిపై ప్రభుత్వం దర్యాప్తుకు ఆదేశించింది.హిమాచల్ ప్రదేశ్ రాజకీయాల్లో సమోసాలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఒక సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు తినాల్సిన సమోసాలు ఆయన వద్దకు చేరకుండానే మాయమైపోయాయి. దీంతో అధికారులకు కోపం వచ్చింది. సీఎంకి కూడా తన సమోసాలు పోయాయని తెలియగానే ఆగ్రహంతో ఏకంగా సీఐడీ విచారణకు ఆదేశించి సమోసా దొంగలను పట్టుకోవాలని ఆదేశించారు. ఇంకేముంది అధికారులు రంగంలోకి దిగిపోయారు.ఈ విషయం తెలియడంతో బీజేపీ నాయకులు సుక్కూను కార్నర్ చేయడం మొదలుపెట్టారు. 'ప్రజల కష్టాల గురించి, రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచించకుండా సమోసాలు పోయాయని సీఐడీ ఎంక్వైరీ వేస్తారా?' అంటూ ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. ఇక ఈ విషయం సోషల్ మీడియాకు చేరడంతో అక్కడ కూడా హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాన్ని, సీఎం సుక్కూను నెటిజన్లు విపరీతంగా ట్రోల్ చేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో
### రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లోని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి శ్రీశైలం గౌడ్ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ టి లక్ష్మారెడ్డి, ఓరుగంటి కృష్ణ గౌడ్, మోతె శ్రీనివాస్ యాదవ్, బండి శ్రీనివాస్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, గుమస్తా మధుసూదన్, తోకల శ్రీను, లాల్ మహమ్మద్, షాకీర్ , చోటు, తోఫిక్, అరుణ్ కుమార్, శంకర్, రమేష్ మంజూల్కర్ ,కిషోరి, దేవి, రవి గుప్తా, రామిరెడ్డి, రంగనాథ్, వెంకటేశ్వర్ రెడ్డి, నరేందర్ గౌతమ్ రాయ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ.



శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో, శివంపేట ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 08 :

మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. మచ్చలేని నాయకుడిగా, నిత్యం ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నటువంటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నా మం డల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి జంగం విజయ వెంకటేష్, కొడకంచి గణేష్ గౌడ్, ముద్దగాల్ల నర్సింలు, ఎర్ర పోచం కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల మద్దతు ఉంటే అరెస్టులు ఎందుకు



జనగాం పాండు. యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి

సీఎం రేవంత్ రెడ్డి మూసి పాదయాత్రలో భాగంగా.%దీ=ా%, నాయకులను తెల్లవారుజాము నుండే అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం. అని బి ఆర్ ఎస్. నాయకులు జనగాం పాండు అన్నారు..ప్రజల మద్దతుంటే ఈ అరెస్టులు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. 6 గ్యారంటీలు అడుగుతారు అన్న ఉద్దేశంతోనే ముందస్తుగా %దీ=ా% లీడర్లను కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడం చేతగానితనానికి నిదర్శనం అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్యను. అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది.

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బిఆర్ఎస్ .నాయకుల ముందస్తు. అరెస్టు

వలిగొండ నవంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వలిగొండ మండలం సంగెం గ్రామానికి వస్తున్న సందర్భంగా ఆ గ్రామ బి.ఆర్.ఎస్. నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు బి.ఆర్.ఎస్. నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని తాము ప్రశ్నిస్తామని.ఉద్దేశంతో ముందస్తుగా అరెస్టు చేయడం. సిగ్గుచేటని వారన్నారు. అరెస్టు అయిన వారిలో కీసరి రాంరెడ్డి కాసుల కృష్ణ వరికుప్పల మల్లేశం కీసరి మల్లారెడ్డి సురకంటి లింగారెడ్డి జక్కల వెంకటేశం తదితరులు ఉన్నారు

## నూజివీడు సీడ్స్ వారి సంధ్య
### 9359వరి పంట పై క్షేత్ర ప్రదర్శన



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: నవంబర్:08

నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలము తిరుమలగిరి గ్రామానికి చెందిన నీరుటి సత్యనారాయణ సాగుచేసిన నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది టి ఎస్ ఎల్ సైదులు మాట్లాడుతు గత 50 ఎండ్లకుపైగా రైతులకు నాణ్యమైన మరియు ఆధునిక పద్ధతిలో విత్తనాలు అందిస్తున్నారు తద్వార ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతున్నాయి అన్నారు అందులో భాగంగా వచ్చిన సంధ్య 9359 రకం మంచి ఫలితాలు ఇస్తుందన్నారు,అగ్గి తెగులు, దోమకాటు ను సమర్థవంతంగా తట్టుకుంటుదన్నారు ప్రతీ కంకిలో అధిక గింజలు ఉండడంతో దిగుబడి కూడ అధికం గా వస్తుంది అన్నారు వానాకాలం, యసంగి రెండు పంటలకు అనుకూలం, ఈ కార్యక్రమానికి డిస్ట్రిబ్యూటర్ కోటేశ్వర రావు మాట్లాడుతు గత 30 సంవత్సరాలుగా నూజివీడు కంపనీ విత్తనాలు అమ్ముతున్నము తీసుకెళ్లిన ప్రతీ రైతు సంతోషంగా ఉన్నారు అన్నారు, ఈ క్షేత్ర ప్రదర్శనకు వచ్చిన డీలర్స్ సంధ్య వరి క్షేత్రం ను చూసి చాలా బాగుందన్నారు వివిధ గ్రామాలనుండి వచ్చిన రైతులు సంతోషం వ్యక్తం చేసిన్నారు అలాగే కంపనీ ప్రతినిధి ఏం వో రాము,యం డి వో బాలకృష్ణ పాల్గోన్నారు .

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ జిల్లా :నవంబర్:08



తెలంగాణ రాష్ట్ర ప్రజల అభిమాన నాయకుడు,నిత్యం ప్రజా సేవకుడు, తెలంగాణ సారథి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా నేడు యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరియు భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, సహచర ఎమ్మెల్యేలు ,ప్రజా ప్రతినిధులతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## 41వ డివిజన్లో ఘనంగా ముఖ్యమంత్రి "శ్రీ ఏ రేవంత్ రెడ్డి" గారి జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా /ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి "శ్రీ ఏ రేవంత్ రెడ్డి" గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని 41వ డివిజన్ కార్పొరేటర్ " పోషాల పద్మ స్వామి గౌడ్ " అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి "శ్రీ ఏ రేవంత్ రెడ్డి" గారి జన్మదిన వేడుకలను శు క్రవారం రోజున 41వ డివిజన్ శంభునిపేట జంక్షన్ వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా కార్పొరేటర్ " పోషాల పద్మ స్వామి గౌడ్ " కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేకును కట్ చేసి, పండ్ల పంపిణీ చేసినారు.ఈ వేడుకలలో కలకోట్ల.రమేష్,ఈదుల.బిక్షపతి, పోలేపాక.యాదగిరి,వేల్పుగొండ.కుమార్ స్వామి,కలకోట్ల.సుందర్,మాదాసి.రాములు,నేరెళ్ల.థామస్,గబ్బెట.కుమార్,ఎల్లా గౌడ్ మరియు మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 42వ డివిజన్లో ఘనంగా ముఖ్యమంత్రి "శ్రీ ఏ రేవంత్ రెడ్డి" గారి జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా /ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి "శ్రీ ఏ రేవంత్ రెడ్డి" గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని 42వ డివిజన్ కార్పొరేటర్ "గుండు చందన పూర్ణచందర్" అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి "శ్రీ ఏ రేవంత్ రెడ్డి" గారి జన్మదిన వేడుకలను శు క్రవారం రోజున 42వ డివిజన్ రంగశాయిపేటలోని బొడ్రాయి సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా కార్పొరేటర్ "గుండు చందన పూర్ణచందర్" మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, మహిళా నాయకురాలు మంతెన సునీత మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేకును కట్ చేసి, పండ్ల పంపిణీ చేసినారు.ఈ వేడుకలలో బోలుగొడ్డు అనిల్, కర్ర కుమార్, అవునూరి కుమారస్వామి, %వీస% బషీర్, పూసల కిరణ్, విలాసాగరం శ్రీనివాస్, జునుక రమేష్, మునుకుంట్ల చంద్రమౌళి, కంచ మల్లయ్య, మజ్జిగ తిరుమల్, శంకేసి అనిల్, పాలకుర్తి సుమన్, రోడ్డ రంజిత్, పాకాల మనోహర్, దేవనూరి వెంకటేశ్వర్లు, ఏలుగు అశోక్, కత్తెరపల్లి వేణు, ఆడెపు రఘు, అంబటి రమ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ లో సీఎం
### రేవంత్ రెడ్డి 55 జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా

శుక్రవారం రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55 వ జన్మదిన కార్యక్రమాన్ని పట్టణలోని ప్రాథమిక పాఠశాలలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించినారు అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పల్లె రాజు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చిన్న వయస్సులోనే రాజకీయంగా ఎన్నో విజయాలు సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజల సౌకర్యాలను అవసరాలను గుర్తించి ప్రభుత్వ పథకాలను అందిస్తూ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథలకు అమలు పరుస్తూ ప్రజా సేవకుడిగా పని చేస్తున్నారని వారు నిండు నూరేళ్ళు జీవించాలని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ , వైస్ చైర్ పర్సన్ ఎర్రం విద్య సాగర్ రెడ్డి , నాయకులు మహంకాళి శ్రీనివాస్ , గోపు రాజం , కొక్కుల సతీష్ , బొద్దుల ప్రేమ్ సాగర్ , పలిగిరి కనకరాజు , బుడిగా శ్రీనివాస్ ,నక్క శ్రీనివాస్ , చేంద్రయ్య , లింగయ్య , రాం సాయి , రవీందర్ ,మహిళ నాయకురాలు శారద , పుష్ప ,దీపా ,కమల , సృజన ,రాజేశ్వరి ,తదితరులు పాల్గొన్నారు

## చేప పిల్లల విడుదల కా ర్యక్రమానికి హాజరైన డాక్టర్ తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాచలం నియోజకవర్గము చర్ల మండలం.తెలంగాణ రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి పథకం ద్వారా 100% రాయితీపై మంజూరైన చేపపిల్లల విడుదల కార్యక్రమాన్ని చర్ల మండలం-చిన్న మిడిసిలేరు ప్రాజెక్టు నందు మండల సంబధిత అధికారులు మరియు మత్స్యకారుల తోడ్పాటు తో-బొచ్చె-రోహు-బంగారు తీగసంతతికి చెందిన చేపపిల్లలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకటరావు చేతులమీదుగా తాలుపేరు ప్రాజెక్టులోకి వదలడం జరిగింది.ఈ కార్యక్రమంలోజిల్లా మత్స్యశాఖ అధికారి తియాజ్ మహమ్మద్ ఖాన్.మండల ఎంపీడీఓ ఈదయ్య. ఎమ్మార్వో శ్రీనివాస్.ఎంపీవో వలీ హజ్రత్.ఏవో రామనవీన్ కుమార్.తాలిపేరు ఏఈ ఉపేంద్ర.పోలీస్ అధికారులు సీఐ రాజు వర్మ.మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మత్స్యకారులు, స్థానిక రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యరధి డిగ్రీ కళాశాలలో ట్రాఫిక్ నియమాలపై సదస్సు



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

భాగ్యరధి డిగ్రీ కళాశాలలో ట్రాఫిక్ నియమాలను పాటించేందుకు అవగాహన కల్పించడానికి ట్రాఫిక్ ఏసీపీ బాలానగర్ శ్రీనివాసులు,ట్రాఫిక్ సీఐ బాలానగర్ సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఒక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేటి తరంలో జరిగే రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ, ప్రమాదాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. రోడ్లపై నడిచేటప్పుడు వాహనాలు నడిపేటప్పుడు సిగ్నల్స్ వద్ద జాగ్రత్తలు తీసుకోవాల్సిన విధానాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపల్ డైరెక్టర్ గోవింద రెడ్డి, నెవలీ వెంకట్ రెడ్డి, రామకృష్ణ, రమేష్ బాబు ట్రాఫిక్ సిబ్బంది కళాశాల సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# క్యాతనపల్లి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులను సందర్శించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా





క్యాతన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జిని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ శుక్రవారం సందర్శించి కాంట్రాక్టర్ సంబంధిత అధికారులతో బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడు పూర్తి అవుతుందని అడిగి తెలుసుకున్నారు. బ్రిడ్జి ఆలస్యం అవకుండా, పని వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులకు తగిన సూచనలు చేశారు.ప్రజలకు రవాణా సౌకర్యం సకాలంలో అందించడంలో బ్రిడ్జి నిర్మాణ ప్రాముఖ్యతను ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించడానికి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆకాంక్షించారు., సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ జనరల్ మేనేజర్‌కి ఆదేశాలు జారీ చేశారు. క్యాతన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన ఫ్లై యాష్ సరఫరా చేయాలని, నిర్మాణ పనులు నిరంతరాయంగా జరగాలనే ఉద్దేశంతో ఫ్లై యాష్ సమయానికి అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేసిన బండారి గంగాధర్ :



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 08 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ జడ్పీహెచ్ఎస్ పిల్లుట్ల హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు అరటి పండ్లు బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రాఘవ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య గారు ఎక్స్ ఎంపిటిసి మంగళపర్తి నాగయ్య,పిల్లి వెంకటయ్య, మంగళపర్తి బిక్షపతి, మంగళపర్తి గోనయ్య, మంగళపర్తి నాగయ్య, మంగళపర్తి కిష్టయ్య,గుర్రాల సాయిలు, బబ్బురి మాణిక్యం,బబ్బురి రాములు, గుర్రాల మల్లేశం,గుర్రాల శివయ్య,సంద్ర లక్ష్మయ్య సంద్ర సత్యనారాయణ, పిల్లి అంజయ్య,మంగళపర్తి అంజయ్య,అందే నర్సింలు మరియు బిజిఆర్ యువసేన అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు గారు. బండారి సాయి కిరణ్, గాండ్ల దాసు, బబ్బురి శ్రావణ్, బబ్బురి శివ,బండారి క్రాంతి, పిల్లి మణికంఠ మరియు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షేక్ అలీ :

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 8.



మెదక్ జిల్లా.శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనార్టీ యువ నాయకులు, షేక్ అలీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రివర్యులు జననేత, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కి పూర్వ వైభవం తెచ్చిన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శాలువాతో సత్కరించి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. తెలంగాణ రాష్ట్రా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రేవంత్ రెడ్డి సారధ్యంలో భవిష్యత్ రోజులలో ఉన్నత రాష్ట్రంగా పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తుందని ఈ సందర్భంగా షేక్ అలీ తెలిపారు.

# ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నేతలు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి జడ్పిటిసి నుండి సీఎం గా ఎదిగిన జనహృదయనేత ప్రజాపక్షపాతి గౌరవనీయులు తెలంగాణ సీఎం అనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకను నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ కష్టేఫలి అన్న పదానికి నిదర్శనం సీఎం రేవంత్ రెడ్డి అన్నారు సామాన్య కార్యకర్త నుండి జీవనం ప్రారంభించిన రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్ జెడ్పిటిసిగా ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా ఎంపీగా తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్ర రెండవ సీఎంగా రేవంత్ రెడ్డి ప్రస్థానం చాలా గొప్పది అన్నారు నేటి రాజకీయాలకు రేవంత్ రెడ్డి స్పూర్తి అన్నారు పదేళ్ల దొరల బానిసత్వం నుండి విముక్తి కలిగించడానికి అహర్నిశలు పనిచేసిన ప్రజా సంక్షేమే ధ్యేయంగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ , వెంకట సుబ్బారెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి ,బొమ్మెర బోయిన రమేష్ ,ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా తిరుమల్, ఆవుల శ్రీనివాస్, గుంటుపల్లి ప్రభాకర్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఈదునూరి ప్రభాకర్, పోలిశెట్టి భాను, ఎన్ ఎస్ యు ఐ శ్రీకాంత్, మోటం కిట్టు ,కొత్తకొండ గణేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, బోడ ప్రవీణ్, ఎండి అఫ్జల్, ముద్రబోయిన శ్రీకాంత్, మోతే విక్కీ, బొడ్డుపల్లి యాదగిరి, బత్తుల సుబ్బారెడ్డి , బోల్ల శివకుమార్, కక్కెర్ల నాగయ్య ,ఎన్ ఎస్ యు ఐ శరత్, తాళ్ల పెల్లి చెన్నకేశవులు, తాళ్ల పెల్లి భాస్కర్, దూదిమెట్ల రాజ్ కుమార్, రావుల రాజు, బర్ల వీరభద్రయ్య, తిరునాళ్, గుండం రాజు, కందిక వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు

# స్టూడెంట్ లీడర్ టు ముఖ్యమంత్రి పదవి వరకు రేవంత్ రెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 08 :




మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారాల గణేష్ తెలంగాణ రాష్ట్ర ద్వితీయ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ కు చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాఠశాల రోజుల్లోనే స్టూడెంట్ లీడర్ అయ్యారు. ఇండిపెండెంట్ గా పోటీ చేసి 2006లో జడ్పిటిసిగా, 2007 లో ఎమ్మెల్సీగా సంచలన విజయం సాధించారు. ఆ తర్వాత టిడిపిలో చేరి తెలంగాణ పార్టీ విభాగానికి అధ్యక్షుడయ్యారు. అనంతరం కాంగ్రెస్లో చేరి టిపిసిసి అధ్యక్ష పదవి దక్కించుకున్నారు. శపథం చేసి మరి కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, తెలంగాణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నాడని వారాల గణేష్ అన్నారు. శివంపేట మండల శాఖ కాంగ్రెస్ పార్టీ తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.

# వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలి.

వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి ఫిజికల్ ఫిట్నెస్: జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ. ఎస్. మహేందర్.

ప్రజాగొంతుక(మెదక్ ప్రతినిధి):





శుక్రవారం రోజు మెదక్ జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ గారి ఆదేశానుసారం ఏ.ఆర్ డి.ఎస్.పి శ్రీ.రంగ నాయక్ గారి ఆద్వర్యంలో జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయ గ్రౌండ్ లో మరియు జిల్లాలోని అన్నీ సర్కిల్ కార్యాలయాల్లో జిల్లాలోని సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, హెూంగార్డ్ సిబ్బందికి ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ పరేడ్ కి ముఖ్య అతిదిగా జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ. ఎస్. మహేందర్ గారు హాజరై పరేడ్ ను పర్య వేక్షించి సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగినది, ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ. ఎస్. మహేందర్ గారు మాట్లాడుతూ... వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుంది. ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. ఇతర సమస్యలు ఏమున్నా పై ఆఫీసర్లకు చెప్పుకునే వీలుంటుందని. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని మెదక్ జిల్లాకి, తెలంగాణ పోలీస్ శాఖకి మంచి పేరు తీసుకురావాలన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు,చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేయడం జరిగింది. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్స్ చేయించుకోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోమెదక్ డిఎస్పీ శ్రీ. ప్రసన్న కుమార్, ఆర్.ఐ శ్రీ.శైలేందర్ గారు,మెదక్ పట్టణ సీఐ శ్రీ.నాగరాజు గారు, మెదక్ రూరల్ సిఐ శ్రీ. రాజశేఖర్ రెడ్డి గారు మెదక్ పట్టణ ఎస్ఐ శ్రీ. అమర్ గారు ఆర్.ఎస్.ఐలు శ్రీ.నరేష్ గారు, భవానీ కుమార్ , మహిపాల్ గారు, యశ్వంత్ రావు గారు మరియు జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ జీతాల సమస్యపై పంచాయతీ సిబ్బంది డి.పి.ఓ.కి వినతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





ఖమ్మం గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందికి పెండింగు జీతాలు మరియు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అనేక నెలలుగా పంచాయతీల్లో సిబ్బందికి జీతాలు రాక ఆర్థిక ఇబ్బందులతో పస్తులుంటూ పనిచేస్తున్నారని ప్రభుత్వం వెంటనే పంచాయతీ సిబ్బందికి రావాల్సిన జీతాలు విడుదల చేయాలని ఖమ్మం జిల్లా గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పిట్టల మల్లయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా డి.పీ.ఓ.ఆశాలత కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.ఖమ్మం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీల్లో పనిచేస్తున్న పంచాయితీ సిబ్బంది. గత 5 నెలల నుండి జీతాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత నెల 5వ తేదిన రెండు నెలల జీతాల చెక్కులు ఇవ్వటం జరిగిందని కానీ ఇంతవరకు సిబ్బంది అకౌంట్లో జీతాలు జమ కాలేదన్నారు. పంచాయతీ సిబ్బందికి పని భారాన్ని తగ్గించాలని.సిబ్బందికి ఉద్యోగ భద్రతా కల్పిస్తూ సర్కులర్ జారీ చేయాలని కోరారు. మల్టీ పర్పస్ విధానం సవరించి పాత పద్ధతి వలే క్యాటగిరి వలె ఇవ్వాలని. ప్రతి నెల 1వ తారీఖు జీతం వచ్చేవిధంగా చేయాలని డిమాండ్ చేశారు. పంచాయితీ రాజ్ శాఖలో పనిచేస్తున్న వారికి మొదటి తారీఖు జీతం ఇవ్వాలని పంచాయితీ రాజ్ మంత్రిగారు స్టేట్మెంట్ ఇచ్చారు దానిలో పంచాయితీ సిబ్బంది ఉన్నామా ? లేమా ? మాకు దీర్ఘకాలికంగా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని క్రమం తప్పకుండా ప్రతి నెలా జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# పేరుకే పరిమితం అయినా సీసీఐ కేంద్రాలు.

లిగాల కమల్ రాజ్....
ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



సీసీఐ కేంద్రాలు ప్రారంభం అయినా నాటి నుండి నేటి వరకు ఒక్క కేజీ పత్తి కొనుగులు చేసింది లేదుతేమ శాతం పేరుతో రైతులు తీసుకువచ్చిన పత్తి రిజెక్ట్ చేసి తిరిగి పంపిస్తున్న వారి మీద చర్యలు ఏవి..??ప్రజా పాలన అంటూ గొప్పలు చెపుతూ రైతులను నిండా ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.వ్యవసాయ మార్కెట్ యార్డులోనే సీసీఐ కేంద్రం ఏర్పాటు చేసి ఎటువంటి షరతులు లేకుండా పత్తి కొనుగులు చేయాలికనకదుర్గా జిన్నింగ్ మిల్ లో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాన్ని పరిశీలించిన మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సీసీఐ కేంద్రాలను ఆర్భాటంగా ప్రారంభించిన అవి కేవలం పేరుకే పరిమితం అయ్యాయి అని మాజీ జడ్పీ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. నాడు మధిర మండలం దెందుకూరు గ్రామం వద్ద ఉన్న కనకదుర్గా జిన్నింగ్ మిల్ లో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగులు కేంద్రాన్ని %దీ=ూ% పార్టీ నాయకులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్భాటంగా ప్రారంభించిన సీసీఐ కొనుగులు కేంద్రాల్లో ఇప్పటి వరకు ఒక కేజీ పత్తి కూడా కొనుగులు చేయలేదని ఆరోపించారు. ఈ ఏడాది పత్తి పంటలు సరిగ్గా పండక దిగుబడి తగ్గి రైతులు తీసుకువచ్చిన అప్పులు ఎలా తీర్చాలి అనే ఆవేదన తో ఒక పక్క ఉండి సీసీఐ కేంద్రాల మీద విశ్వాసం తో పత్తి అమ్ముకునేందుకు తీసుకువస్తే అక్కడ బయ్యారు, అధికారులు తేమ శాతం పేరుతో రిజెక్ట్ చేసి తిరిగి వెనుకకు పంపిస్తున్నారని అలాంటి వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం క్వింటాకు రూ. 7521/- మద్దతు ధర ఇస్తున్న సీసీఐ కేంద్రాల్లో పత్తి ఎందుకు కొనుగులు చేయడం లేదని ఆయన నిలదీశారు. సీసీఐ కేంద్రాల్లో కొనుగులు చేయకపోవడం వల్ల రైతుల అవసరాలను ఆసరాగా తీసుకొని గ్రామాల్లో దళారులు రూ. 5000/- నుండి రూ.5500/- అంటూ పత్తి కొనుగులు చేయడం తో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రజా పాలన మాది అంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రైతు కూలీలను నిండా ముంచుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికార యంత్రాంగం స్పందించి సీసీఐ కేంద్రాల్లో ఎటువంటి షరతులు లేకుండా పత్తి కొనుగులు చేయాలని అలానే వ్యవసాయ మార్కెట్ యార్డు లోనే సీసీఐ కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు మాజీ వైస్ చైర్మన్ కటికల సత్యనారాయణ రెడ్డి మండల పట్టణ పార్టీ కార్యదర్శులు బొగ్గుల భాస్కర్ రెడ్డి అరిగే శ్రీనివాసరావు కౌన్సిలర్ అప్పారావు, మాజీ సర్పంచ్ లు బొగ్గుల వీరారెడ్డి వేమిరెడ్డి చిన్న నాగిరెడ్డి మీనుగు ప్రసాద్ రామిరెడ్డి వెంకటేశ్వరరావు కృష్ణ మాజీ ఎంపీటీసీ పరిటాల పూర్ణచంద్రరావు నాయకులు ఆళ్ల నాగబాబు వంకాయలపాటి నాగేశ్వరరావు కపిలవాయి జగన్మోహనరావు, రాజా వెంకటరెడ్డి, నరసింహారావు దామా శేషగిరి రావు రాంబాబు, రామారావు తదితరులు పాల్గొన్నారు పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఈ నెల 14 న నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్ ప్రారంభం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు.
ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్






రాయపట్నం బ్రిడ్జి నుంచి రైల్వే బ్రిడ్జి వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధంప్రతి ఇంటికి తడి పొడి చెత్త సేకరణకు చెత్త బుట్టల పంపిణీ మున్సిపాలిటితో పాటు మండలాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు మధిర మున్సిపల్ కార్యకలాపాలపై అధికారులతో సమీక్షించిన ఉప ముఖ్యమంత్రిభారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా మధిర నియోజకవర్గంలో నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అధికారులకు దిశా నిర్దేశం చేశారు.శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మధిర లోని తన క్యాంప్ కార్యాలయంలో మధిర మున్సిపల్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ హాజరయ్యారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య నిర్వహణ అభివృద్ధి పనులు రూపొందించిన ప్రణాళికలు, తదితర అంశాలను మున్సిపల్ కమీషనర్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య నిర్వహణ గణనీయంగా పెరిగేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్ అనే కార్యక్రమాన్ని వినూత్నంగా చేపట్టాలని, దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మధిర పట్టణానికి వచ్చే ప్రతి చోట పచ్చదనం ఉట్టిపడేలా పార్కులు ఏర్పాటు చేయాలని అన్నారు. పాత డంపింగ్ యార్డ్ కు వెళ్లే ఇంటర్నల్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. మధిర మున్సిపాలిటీకి అధునాతన కార్యాలయ భవన నిర్మాణం ఉండేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. మధిర మున్సిపల్ రోడ్డు హద్దులు దాటి నిర్మాణాలు జరిగితే మున్సిపల్ కమీషనర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీలలో వీధి దీపాలు వెలిగే విధంగా నిత్యం పర్యవేక్షణ చేయాలని పట్టణంలోని వరద ముంపు ప్రాంతాల్లో సాక్షి రేషన్ పద్ధతిలో సిసి రోడ్ల పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో వైరా ఏరు నుంచి వరదలు పట్టణంలోకి పొంగిపొర్లుతున్న నేపథ్యంలో రాయపట్నం బ్రిడ్జి నుంచి రైల్వే బ్రిడ్జి వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. మున్సిపల్ ఇరిగేషన్ శాఖల అధికారులు కలెక్టర్ సమక్షంలో ఎస్టిమేషన్ లను తయారు చేయాలని సూచించారు.ప్రజలు తడి, పొడి చెత్త వేర్వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించేలా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, పట్టణ పరిధిలోని ప్రతి ఇంటికి తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించేందుకు రెండు చెత్త బుట్టలను పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ చేసి డంపింగ్ యార్డ్ కు తరలించాలని మధిర పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచేందుకు అవసరమైన స్వీపింగ్ మిషన్ లు కొనుగోలు చేయాలని పట్టణంతో పాటు మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మండల కేంద్రాల్లో పిచ్చి మొక్కల తొలగింపుకు ట్రీ కట్టర్ గ్రాస్ కట్టర్స్ కొనుగోలు చేయాలని ఉప ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. మధిర పట్టణంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అక్కడ పచ్చదనం ఉండేలా ఏర్పాట్లు చేయాలని పట్టణంలోని ఖాళీ స్థలాలలో చెత్తా చెదారం లేకుండా సంబంధిత యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. మధిర మున్సిపల్ పరిధిలో పారిశుధ్య వాహనాల మూమెంట్ తెలుసుకునేందుకు వీలుగా జిపిఆర్ఎస్ ట్రాకింగ్ ను కలెక్టర్ మొబైల్ కు కనెక్ట్ చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. సమీకృత మార్కెట్లో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయడానికి స్థలాన్ని పరిశీలించాలని కలెక్టర్ కు సూచించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి నీటిపారుదల శాఖ ఇరిగేషన్ డీఈ నాగ బ్రహ్మయ్య, సంబంధిత అధికారులతో సమీక్షించి, మహాదేవపూర్ ఎత్తిపోతల పథకం పనులు జూన్ నాటికి పూర్తి చేయాలని, జాలిమడి ఎడమ, కుడి కాలువ పరిశీలన చేసి మరమ్మత్తులు ఏవైనా ఉంటే వాటి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మధిర పట్టణంలో చెత్త అధికంగా ఉండే వల్నరబుల్ ప్రదేశాలను గుర్తించి వాటిని శుభ్రం చేయాలని అధికారులకు సూచించారు. పారిశుధ్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో వంద శాతం రెగ్యులర్ గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అటెండెన్స్ పక్కాగా పర్యవేక్షించాలని ప్రతి ఒక్కరికి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్ ఇరిగేషన్,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు తహశీల్దార్ రాంబాబు ఎర్రుపాలెం తహసీల్దార్ ఉషా శారద, ముదిగొండ తహసీల్దార్ సునీత ఎలిజబెత్ ఆర్ అండ్ బి అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆరోగ్యాలతో ఉండాలి



సీఎం జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 08

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై కేకు కట్ చేసి స్వీట్లు పండ్లు పంచారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ప్రజల గుండెల్లో వారు చిరస్థాయిగా నిలిచిపోవాలని కోరుకున్నారు. ప్రజా పాలనలో రైతుల సంక్షేమం కొరకు చేపడుతున్న అన్ని కార్యక్రమాలను అమలు పరుస్తూ, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం కు ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుదిపాల బుచ్చిరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మాజీ ఎంపీపీ బాసని చంద్ర ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి,దుబాసి కృష్ణమూర్తి, చిందం రవి, మారేపెల్లి కట్టయ్య , మార్కండేయ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# సామాజిక, ఆర్థిక, విద్య ,ఉపాధి,రాజకీయ, మరియు కుల సర్వేలో.

ప్రతి ఇంటిని నమోదు చేయాలి. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.
ప్రజా గొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి)





జిల్లా కలెక్టర్ స్వయంగా తన నివాస గృహ సమాచారాన్ని ఎన్యుమరేటర్లకు,అందించి పలువురికి ఆదర్శంగా నిలిచిన కలెక్టర్.మెదక్ మున్సిపాలిటీ ఒకటో వార్డులో,గృహాల జాబితా నమోదు,మూడో,రోజులో భాగంగా కలెక్టర్ నివాసగృహాన్ని,సర్వే చేసిన మున్సిపల్ కమిషనర్,ఎన్యుమరేటర్లు,వెనుకబడిన తరగతులు మరియు ఇతర బలహీనవర్గాల అభ్యున్నతికై సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి మరియు రాజకీయ సర్వే జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు,శుక్రవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మెదక్ మున్సిపాలిటీ ఒకటో వార్డులో గృహాల జాబితా నమోదు మూడో రోజులో భాగంగా కలెక్టర్ నివాసగృహాన్ని సర్వే చేయడానికి వచ్చిన ఎనిమినేటర్లకు కలెక్టర్ పూర్తి సమాచారం అందించి సహకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మూడో రోజు గృహాల జాబితా నమోదు చేస్తున్నామని ఏ ఒక్క ఇంటిని వదిలిపెట్టకుండా జాబితా సిద్ధం చేస్తున్నామన్నారు. రేపటినుండి పూర్తి సమాచారంతో సమగ్ర సర్వే కొనసాగుతుందని ప్రజలందరూ సహకరించాలన్నారు.నిన్నటి వరకు గృహాల జాబితా నమోదులో భాగంగా 1613 బ్రాకులలో 1613 ఎన్యుమరేటర్ లను,167 సూపర్వైజర్లను నియమించుకున్నట్లు తెలిపారు ఇప్పటివరకు జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో 1, లక్షా 23, వేల 326 ఇండ్ల జాబితా నమోదు చేయగా పట్టణ ప్రాంతంలో-19754 , జిల్లా వ్యాప్తంగా-01 లక్ష 43 వేల 80 ఇండ్ల జాబితా నమోదు పూర్తి చేసినట్లు చెప్పారు. గృహాల జాబితా చివరి రోజు మా ఇంటిని సర్వే నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నా భార్య సంగిరెడ్డి శ్రీజ ఇంటి యజమానిగా మున్సిపాలిటీ- మెదక్, వార్డు నెంబర్ 018-ఎన్నిమరేషన్ బ్లాక్-17120075ఎన్యుమరేషన్ బ్లాక్ లో (%జు.ణ%) కుటుంబ సభ్యుల క్రమ సంఖ్య-(094) ఇంటి నెంబర్-1-12-26/9 గా నమోదు చేశారన్నారు. గృహాల జాబితా నమోదుకు వచ్చిన ఎన్యుమరేటర్లకు సమగ్ర సమాచారం ఇచ్చి సహకరించామని తెలిపారు. అనంతరం మా ఇంటికి స్టిక్కర్ వేయడం జరిగిందన్నారు ప్రతి ఒక్కరూ గృహాల జాబితా సమాచారాన్ని అందించి సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కమిషనర్, జి శ్రీనివాస్ రెడ్డి, ఎన్యుమరేటర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ .పార్టీ.



వలిగొండ నవంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి.

వలిగొండ మండల కేంద్రంలో ఇటీవలన మూసి లో పడి చనిపోయిన చిన్నారుల కుటుంబాలను వలిగొండ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ కుటుంబాలను. పరామర్శించి ఆ కుటుంబాలకు 40.000. వేల.రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో వలిగొండ మండల మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి. రైతు సమన్వయ.సమితి మాజీ కోఆర్డినేటర్ పడమటి మమత నరేందర్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి. మాజీ ఎంపీటీసీ ఎడ్ల నిరంజన్ రెడ్డి. పట్టణ అధ్యక్షుడు అప్రోచ్. కళ్లెం మారయ్య. కొండూరు వెంకటేశం.పోలేపాక సత్యనారాయణ. ఎదురుగట్ల రాములు. బలుగురి నరేష్ రెడ్డి. మోతే. వెంకటేశం మోతే మల్లేశం. తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాల స్ఫూర్తితో పోరాడుదాం

కార్మిక రాజ్య స్థాపన కోసం ఉద్యమిద్దాం మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు నుపా భాస్కర్,కల్లూరి కిషోర్ పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ ప్రజా గొంతుక నవంబర్ 8 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం తిమ్మంపేట పంచాయతీ రాజీవ్ నగర్ గ్రామంలో కామ్రేడ్ మడకం ఎర్రన్న సంస్కరణ సభ ఎంత ఘనంగా నిర్వహించడం జరిగింది.మడకం ఎర్రన్న స్థూపానికి గ్రామ కార్యదర్శి తూర్సం రామ్మూర్తి జెండా ఎగురవేసి అమరవీరుల సంస్కరణ సభకు అధ్యక్షత నిర్వహించడం జరిగింది.ఈ సభకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్,జిల్లా కమిటీ సభ్యులు కల్లూరు కిషోర్,నిమ్మల రాంబాబు పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ పాల్గొని కామ్రేడ్ మడకం ఎర్రన్న స్థూపానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.అమరవీరుల త్యాగాల పోరాటాల స్ఫూర్తితో వారి ఆశయ సాధన కోసం పోరాడడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.అమరవీరుల త్యాగాల,పోరాటాల స్ఫూర్తితో వారి ఆశయ సాధనకై పోరాడలని భూమి,బుక్తి,విముక్తి కోసం,దోపిడీ పీడనలు లేని సమ సమాజ స్థాపన కోసం కలలు కని,ఎందరో తమ అమూల్యమైన జీవితాలను ఉద్యమం కోసం అంకితం చేసి,నిజాయితీగా,నిస్వార్థంగా పనిచేస్తూ,ఆశయ సాధన కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి అమరులైనారు అన్నారు శ్రమ దోపిడి కి వ్యతిరేకంగా పోరాడలని, కార్మిక రాజ్య స్థాపన కోసం ఉద్యమించాలని.అత్యున్నతమైన వర్గ పోరాటాల సిద్ధాంతం,కమ్యూనిజం కోసం ధారపోసిన త్యాగధనుల చరిత్ర మహోన్నతమైనదని,దానిని సదా గుర్తు చేసుకోవాలి వారి త్యాగాన్ని,పోరాటాన్ని,సిద్ధాంతాన్ని,ఎత్తి పట్టుకొని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలి,ఎర్రజెండా రెపరెపల్లో పోరాటాల సవ్వడిలో అమరమూర్తుల ఆశయాల స్వప్నాలను వీక్షించాలి.కమ్యూనిస్టు ఉద్యమాలలో ఎందరో తమ ప్రాణాలర్పించారని మాట్లాడారు.ఉద్యమాలలో ప్రాణాలర్పించిన అమరులను యాది చేసుకోవడం మన బాధ్యత మరణించిన అమరుల స్ఫూర్తితో ఉద్యమాలలో ముందుకు పోవాలని మాట్లాడారు.ఈ సభలో అరుణోదయ కళాబృందం ప్రత్యేక ఆకర్షణయంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నకిరికంటి నాగేశ్వరరావు మండల కమిటీ సభ్యురాలు నూప సరోజిని,వెల్కమ్ చలమన్న పార్టీ గ్రామ కార్యదర్శులు సున్నం కృష్ణ చుక్క వెంకన్న ఊటుకూరు జోగానందం కురుశం కృష్ణమూర్తి మడకం రాజులు మడకం రాజు మడకం గంగులు మడకం నరేంద్ర నాగరాజు స్వయం వెంకటమ్మ కొంద్రు ధర్మరాజు వెలకం వెంకటేష్ స్వయం రాము జయమ్మ లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలీ అధికారులను ఆదేశించిన రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ డి.ఎస్ చౌహన్.





ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి)

రామాయంపేట పట్టణంలోని మార్కెట్ కమిటీని తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ డి.ఎస్ చౌహన్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆయన సూచించారు. సెంటర్ నిర్వాహకులు సరిగ్గా పని చేయడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తనిఖీల్లో భాగంగా రామాయంపేట మార్కెట్ కమిటీని తనిఖీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్ర సివిల్ సప్లైకమిషనర్ తో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు హరికృష్ణ, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి బర్త్ డే రోగులకు పండ్లు పంపిణీ.




శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 08:

మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇప్పుడు కాంచి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జంగం విజయ వెంకటేష్, ముద్దగాళ్ల నర్సింలు, కొడకంచి గణేష్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి..




ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

నల్లగొండ జిల్లాధర్వేశపురం వేదా పంక్షనహాల్ నందునాగార్జునసాగర్ నియోజకవర్గంగుర్రంపోడు మండలం, కోయిగురోనిభావి గ్రామ వాస్తవ్యులుపులకరం అంజయ్య ముదిరాజ్ గారి కుమారుడు కృష్ణ ముదిరాజ్ - గాయత్రి గార్ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఆశీర్వదించారు ఎమ్మెల్సీ తో పాటురాష్ట్ర బి.ఆర్.యస్ పార్టీ నాయకులు వెనిగండ్ల పిఎసియస్ చైర్మెన్ కెవి రామారావు,తెలంగాణ ఉద్యమ నాయకులు బల్గురి నాగేష్ గౌడ్, కొప్పోల్ మాజీ సర్పంచ్ లింగారెడ్డి,జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు మారపాకుల నరేందర్,మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టు చేసిన లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలి




లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబల్ నాయక్ డిమాండ్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

భువనగిరి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్, జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్ సహా పలువురు నాయకులను అరెస్టు చేయడాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి తీవ్రంగా ఖండించింది. సీఎం రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట పర్యటన సందర్భంగా, లంబాడి హక్కులపై ప్రశ్నించాలనే ఉద్దేశంతో వచ్చిన సమితి నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్లకు తరలించడం, కొందరిని గృహనిర్బంధం చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు.ఈ అరెస్టులను నిరసిస్తూ, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ నిర్దాక్షిణ్యంగా ఈ నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఈ డిమాండ్లను పట్టించుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ఉపాధ్యాయుని సొంత నిధులతో విద్యార్థులకు బెల్టులు అందజేత.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 8 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, చిన్న గొట్టిముక్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న బొమ్మ శ్రీనివాస్ ఆ పాఠశాలలో గల 166 మంది విద్యార్థులకు సుమారుగా 21,000 రూపాయల తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి ప్రైవేటు విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అలాగే ఉండాలని బెల్టులు అందజేశారు పాఠశాలకు వస్తున్నామా విధిలు నిర్వహిస్తున్న మా ఇంటికి వెళ్తున్నామా అనే విధానంలో ఆలోచించకుండా నా పాఠశాల పిల్లలు కూడా మంచిగా ప్రైవేట్ పాఠశాల పిల్లల లాగా కనిపించాలనే ముఖ్య ఉద్యేశం తో ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఈ విధంగా పాఠశాల విద్యార్థులకు సహాయం చేయడం అనేది ఎంతో గర్వించదగ్గ విషయం ఈ ఉపాధ్యాయుని లాగే పాఠశాలకు ఒక ఉపాధ్యాయుడు ఉంటే మన రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారవుతాయి ఈ విధంగా ఆలోచన చేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎం ఈ ఓ బుచ్చ నాయక్, ఉపాధ్యాయులు తోటి ఆంగ్ల ఉపాధ్యాయుడు అయిన శ్రీనివాస్ ని అభినందించారు పాఠశాల విద్యార్థులందరూ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు ఉచిత వైద్య శిభిరం



ఉద్యోగస్తుల ఫ్యామిలీకి గ్రాండ్ ఛాలెంజ్ 2.0 పరిగి డిపో మేనేజర్ కరుణ శ్రీ

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ యొక్క ఆదేశానుసారం పరిగి డిపోలో మేనేజర్ కరుణ శ్రీ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగస్తుల ఫ్యామిలీకి గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ 2.0 ను ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ ఉద్యోగస్తులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గుర్తించి కుటుంబంలో ఉన్న ప్రతి సభ్యులకు ఉచిత హెల్త్ శిభిరం నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేళలో ఇలాంటి మంచి విషయం ప్రభుత్వం తెలియజేయడం గొప్ప విషయం అని కొనియాడారు.మా ఆర్టీసి ఉద్యోగుల పట్ల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడం గర్వాంగా ఉందని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోమ్లా,డిపో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ వద్ద రాష్ట్ర కార్యదర్శి బండి ఈశ్వర్ ఆధ్వర్యంలో

### ఘనంగా పుట్టినరోజు వేడుకలు




కాకతీయ యూనివర్సిటీ నవంబర్ 08 ప్రజాగొంతుక న్యూస్/వరంగల్ జిల్లా /ప్రతినిధి:

ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యులు, గడీల పాలన నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని గట్టెక్కించిన ఘనుడు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మాజీ సారథి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని నేడు కాకతీయ యూనివర్సిటీ ఎదుట %చీూఖ×% రాష్ట్ర కార్యదర్శి బండి ఈశ్వర్ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..ప్రణవ్..

- నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు.
- హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ,మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు.
- స్వయంగా ఇంటింటికీ వెళ్లి సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రణవ్.
- కష్టకాలంలో అండగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.హుజురాబాద్ పట్టణంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు.ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన,అనంతరం జమ్మికుంట పట్టణంలోని సత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన వ్యక్తి సిఎం రేవంత్ రెడ్డి అని,దేశంలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి సమగ్ర కులగణ సర్వేను నిర్వహించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని,ఆరు గ్యారంటీల అమలు ద్వారా ప్రజలకు మరింత చేరువై,సేవ చేస్తూ దమ్మున్న నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు.అలాగే ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా హుజురాబాద్ మండలంలోని పలు గ్రామాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్దిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు.కష్టకాలంలో మాకు అండగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జమ్మికుంట పట్టణ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.



## జమ్మికుంట పట్టణ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.



# షాద్ నగర్ లో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కేశంపేట మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎఫ్.సి.ఎన్ ఫౌండేషన్ వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం

ప్రజా గొంతుక / రంగా రెడ్డి జిల్లా బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా షాద్ నగర్ లోని లింగారెడ్డి గూడ గ్రామం బైపాస్ రోడ్ వద్ద ఉన్న ఎఫ్.సి.ఎన్ ఫౌండేషన్ వృద్ధ ఆశ్రమంలో కేశంపేట మాజీ జడ్పీటీసీ తాంద్ర విశాలా శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా విశాలా శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో మరింత శక్తిని ప్రసాదించి, రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకట్ రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, చెంది తిరుపతి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూర్ బస్వం, బాబర్ ఖాన్, రఘు నాయక్, శ్రీనివాస్, శ్రీను నాయక్, బచ్చలి నరేష్, కొప్పునూరి ప్రవణ్, దిలీప్, ముబారక్, పురుషోత్తం రెడ్డి, సీతారాం, తుపాకుల శేఖర్, నవీన్, రమేష్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ అన్నదానం కార్యక్రమం ద్వారా వృద్ధులకు భోజనాలు అందించడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సేవా దృక్పథంతో వేడుకలు జరుపుకోవడం అందరికీ ఆనందం కలిగించింది.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

పాలమూరు పులిబిడ్డ రేవంత్ రెడ్డి ప్రస్థానం నాడు మిడ్జిల్ జడ్పిటిసిగా నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా

ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో




మహబూబ్ నగర్ జిల్లా, జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలంలో 2006లో స్వతంత్ర అభ్యర్థిగా జడ్పిటిసిగా విజయం సాధించి త ెన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రజలలో గౌరవం మరియు విశ్వసనీయతను సంపాదించారు. అతను అన్ని పార్టీలను ఒక్కచోట చేరుస్తూ, తన వాక్యంతో ప్రజల మద్దతును పొందిన ఏకైక యువ నాయకుడిగా ప్రశంసలు పొందాడు.2007లో శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన రేవంత్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడితో కలసి 2009లో కొడంగల్ నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థిగా ఎన్నికయ్యారు. తన మొదటి ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే, ప్రజల కోసం, ప్రజా సమస్యలపై చేసిన పనులు ఆయనను ప్రత్యేకంగా గుర్తింపును ఇచ్చాయి.2014 లో రెండవసారి ఎమ్మెల్యేగా గెలిచి, 2018 అక్టోబర్లో టిడిపి నుండి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత, ఆయనను తెలంగాణ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్గా నియమించారు. తన నాయకత్వంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పునరుద్ధరణకు కృషి చేసి 2019లో మల్కాజిగిరి ఎంపీగా గెలుపొందారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో 64 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందడం అనేది రేవంత్ రెడ్డి నాయకత్వంలోని అత్యున్నత విజయంగా భావించారు. 2023 డిసెంబర్ 7 న రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకరించిన వెంటనే, ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేశారు. 50% రైతు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, ప్రజా పాలన మొదలైన పథకాలు అమలు చేసి ప్రజల హృదయాలలో స్థానం సంపాదించారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు, వెయ్యి కళ్ళతో తమ ప్రాంత నాయకుడి ను ముఖ్యమంత్రిగా చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి దక్షిణ తెలంగాణకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళాలని ప్రజలు ఆశిస్తున్నారు.టెలంగానా రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన

## కలెక్టర్ .. ఏఈఓ, పిఏసిఎస్ సి ఓ, కేంద్ర ఇన్చార్జి లా సస్పెన్షన్..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

తేమ శాతం ఎక్కువగా ఉన్న ధాన్యము తూకం వేయడం అస్తవ్యస్తంగా రికార్డుల నిర్వహణ ప్యాడి క్లీనర్లను వినియోగించకపోవడం దాన్యం రవణాలు జాప్యం చేయడం సంబంధిత అధికారుల విధుల్లో నిర్లక్ష్యంపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి గుర్రంపోడు మండలంలోని కొప్పోలు చామలేడు గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు కొప్పోలు కేంద్రంలో తూకం వేస్తున్న ధాన్యం కుప్పలో నుంచి ధాన్యాన్ని తీసుకొని తేమ శాతం పరిశీలించారు తేమ శాతం 22 వరకు చూపడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి అధికారులను నిలదీశారు. తేమ శాతమును స్వయంగా పరిశీలించాల్సిన ఏఈఓ ను కలెక్టర్ ను ప్రశ్నించగా తానులేని సమయంలో తేమ తీశారు అనడంతో ఏఈఓ రామాంజనేయులు పిఏసిఎస్ సీఈఓ సాయికుమార్ సెంటర్ ఇన్చార్జి ధర్మయ్య ను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు ధాన్యం రవాణాలో తీవ్ర జాప్యం జరుగుతుందని కేంద్రం నిర్వాహకుల తీరుపై రైతులు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు సెంటర్ను మరొకరికి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగిస్తామని పని తీరు మార్చుకోకపోతే కమిషన్ నిలిపివేస్తామని హెచ్చరించారు ధాన్యమును శుభ్రపరచేందుకు ప్యాడి క్లీనర్ల వినియోగమే లేకపోవడం రికార్డులను నిర్ణిత నమూనాలో నిర్వహించకపోవడంపై కలెక్టర్ ప్రశ్నించారు ప్రతిరోజు తేమశాతం చూడాలని రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు చామలేడు కేంద్రంలోనూ ఇదే రకమైన లోపాలను గుర్తించిన కలెక్టర్ తాను మరోసారి వచ్చి పరిశీలిస్తానని హెచ్చరించారు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి వెంకటేశ్వర్లు దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి తాసిల్దార్ జి కిరణ్ కుమార్ ఎంపీడీవో మంజుల వ్యవసాయ అధికారి కంచర్ల మాధవరెడ్డి తదితరులు ఉన్నారు

# లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



యాదాద్రి భువనగిరి. నవంబర్ 08 ప్రజా గొంతుక ప్రతినిధి.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా శుక్రవారం నాడు యాదగిరిగుట్ట స్వయంభూ శ్రీ లక్ష్మీనరసంహస్వామి వారిని దర్శించుకున్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి తో పాటు,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,టూరిజం సినిమా టోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య,సీ ఎస్ శాంతి కుమారి,ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి,ఎం పి చామల కిరణ్ కుమార్ రెడ్డి,దేవాదాయశాఖ కమీషనర్ హనుమంత్ కె. జండగే జిల్లా కలెక్టర్ హనుమంతరావు,రాచకొండ సి పి సుధీర్ బాబు వేద పండితులు,అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ముందుగా స్వామి వారి పుష్కరిణి వద్ద స్నాన సంకల్పన గావించారు. అఖండ జ్యోతి దీపారాధన సమర్పించారు.తూర్పు రాజగోపురం ద్వారా ముఖ్యమంత్రి,మంత్రులు ఆలయంలోనికి ప్రవేశించారు.ప్రధాన అర్చకులు,వేద పండితులు ఆలయ సంప్రదాయంతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.ధ్వజ స్తంభం వద్ద మొక్కి తదుపరి స్వామి వారి అంతరాలయంలో అర్చన పూజలు నిర్వహించారు. దర్శనానంతరం గౌరవ ముఖ్యమంత్రి కి మహా మండపంలో వేద మంత్రాలతో వేదాశ్వీరచనం గావించడం జరిగింది.రాష్ట్ర దేవాయదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ముఖ్య మంత్రి, మంత్రులను శాలువాతో సత్కరించారు.స్వామి వారి మెమొంటోను అందచేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త వారి ప్రసాదాన్ని అందచేశారు.తర్వాత యాదాద్రి అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గాలి రవి కుమార్ కంచర్ల విజయేంధర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు
నల్లగొండ జిల్లా,ధర్వేశిపురం వేదా పంక్షన్ నందు

గుర్రంపోడు మండలం, కోయిగురోనిభావి గ్రామ వాస్తవ్యులు పులకరం అంజయ్య ముదిరాజ్ కుమారుడు కృష్ణ ముదిరాజ్ - గాయత్రి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను మాజీ జెడ్పిటిసి గాలి రవి కుమార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కంచర్ల విజయేంధర్ రెడ్డి ఆశీర్వదించారు కార్యక్రమంలోసర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు రావులపాటి భాస్కర్,గుర్రంపోడ్ సర్పంచ్ షేక్ సయ్యద్ మియా,తెలంగాణ ఉద్యమ నాయకులు బల్గురి నగేష్ గౌడ్, గుండెబోయిన కిరణ్ కుమార్ యాదవ్,తిరుగుడు లింగారెడ్డి,ఎన్నమల కృష్ణప్రసాద్, షేక్ మదార్ష, చక్రవర్తి,బొమ్ము అశోక్,శంకర్ రావు, ఆడెపు లింగయ్య,బుషిపాక శ్రీను,ముస్కు సైదులు,భరత్ కుమార్,వేణు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలతో మోసపోయిన రైతులు

అధికారులు స్పందించి నష్టపరిహారం అందేలా చూడాలని వేడుకోలు
ప్రజా గొంతుగా ప్రతినిధి : శాయంపేట నవంబర్ 08



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని హుస్సేన్ పల్లి శివారు ప్రాంత రైతులు కల్తీ విత్తనాలతో మోసపోయారు అధిక దిగుబడి వస్తుందనే ఆశతో వరి పంట వేస్తే పంట మొత్తం కల్తీగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు చెప్పిన వివరాల ప్రకారం శాయంపేటలోని శ్రీ సాయి ఫర్టిలైజర్స్ లో యశోద కంపెనీకి చెందిన జైశ్రీరామ్ విత్తనాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. రసీదులు ఉన్నట్లు తెలిపారు. ఆ పంటకి ఎరువులు, నీరు సమృద్ధిగానే అందించినట్లు తెలిపారు. ఆ వరి అక్కడ అక్కడ మాత్రమే 50 శాతం పొట్ట కొచ్చినట్లు తెలిపారు. మిగతా పొలం కల్తి విత్తనాలుగా దర్శనమిచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు మెమోరాండం ద్వారా తెలియపరచినట్లు తెలిపారు. వారు సందర్శించి కల్తీ జరిగిందని ఒప్పుకున్నట్లు తెలిపారు. చుట్టుపక్కల రైతుల పొలాలు కోయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అధికారులు, విత్తనాలు అందించిన యజమాని పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపుగా 20 ఎకరాల పైబడి పంట వేసినట్లు రైతులు స్పష్టం చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు శంకరరావు, మొగిలి, రామయ్య, రాజేందర్, రాజన్న, ఐలయ్య, రామయ్య, నిరంజన్ రావు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ (టిఎస్ఎస్ఎ) ఆధ్వర్యంలో సచివాలయంలో ఉద్యోగులందరూ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం వేడుకలు.





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-

తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ (టిఎస్ఎస్ఎ) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవంను శుక్రవారం సచివాలయంలో ఉద్యోగులందరూ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేష్ కుమార్ మాట్లాడుతూ సచివాలయం ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా ప్రజాస్వామ్యయుత వాతావరణంలో సచివాలయం ఉద్యోగుల సంఘానికి త్వరలోనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ (టిఎస్ఎస్ఎ) ప్రధాన కార్యదర్శి జె.ప్రేమ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయానికి వన్నెతెస్తున్న గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్, యామిని,కనకతార లకు ప్రత్యేకంగా సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వామి,కైలాష్,శ్రీకాంత్,శ్రీదేవి,రాజేశ్వరి,లక్ష్మీ ప్రసన్న,కె.స్వామి,తిరుపతి,సైదులు,కె.శ్రీనివాస్ రెడ్డి,ప్రశాంత్ కుమార్,కిషోర్,కరుణాకర్, చిత్తరంజన్,రవి,మొదలగు సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పుట్టిన రోజు సందర్భంగా కేక్ కటింగ్



లింగాలఘణపురం/ప్రజాగొంతుకన్యూస్

మండలం లోని వడ్డిచెర్ల గ్రామంలో శుక్రవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## బీసీ సేన కోందూర్గ్ మండల కమిటీ ఎన్నిక



ముఖ్య అతిథిగా బీసీసేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్ ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో

కోందూర్గ్ మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం, బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో బీసీ సేన నూతన కమిటీని ఎన్నుకునే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ గారు పాల్గొని, "దేశంలో బీసీలంతా ఐక్యంగా ఉండాలి" అని అభిప్రాయపడ్డారు.ఈ కమిటీ ఏర్పాటు ద్వారా బీసీలను ఐక్యంగా చేయడం లక్ష్యంగా పనిచేస్తుంది. కోందూర్గ్ మండల నూతన కమిటీని ఈ విధంగా ఏర్పాటు చేశారు:అధ్యక్షులు: చెక్కల చందు ముదిరాజ్ఉపాధ్యక్షులు: ఈసరి లింగంప్రధాన కార్యదర్శి: వెంకటేష్ గౌడ్సహ కార్యదర్శి: మొడ్సు మధుకోషాధికారి: గుంటి నరేందర్కమిటీ సభ్యులు: శివకుమార్, మల్లేష్ గౌడ్, రమేష్, నరేష్ కుమార్, రవిగౌడ్, పెంటయ్యఈ కార్యక్రమంలో బీసీ సేన నియోజకవర్గ అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి నరసింహ చారి, శ్రీశైలంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.ఈ కమిటీ స్థాపన ద్వారా బీసీ ల సమస్యలను పరిష్కరించేందుకు, వారి హక్కుల కోసం పోరాటం చేయడానికీ, ఐక్యంగా పనిచేయడానికీ బీసీ సేన మరింత శక్తివంతమవుతుంది.

## సంచలన నేత మా రేవంత్ రెడ్డి



మహేశ్వరం మండల కేంద్రం అమీర్పేట గ్రామంలో ఘనంగా జన్మదిన వేడుకలు సిఎం రేవంత్ రెడ్డి దమ్ము ధైర్యం ముందు ఎవరు సరిపోరు
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 8 చిక్కిరి శ్రీకాంత్

ఎలాంటి పొలిటికల్ ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ లేదు. అట్టడుగు స్థాయి నుండి రాజకీయం మొదలుపెట్టి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీగా విజయం సాధించి ప్రజా ప్రతినిధిగా పొలిటికల్ కెరీర్ మొదలు పెట్టీ.. తన శక్తి సామర్థ్యాలతో తక్కువ కాలంలోనే ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టిన నేత అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అయ్యారని దమ్మున్న లీడర్ రేవంత్ రెడ్డి అంటూ....ఈరోజు తెలంగాణ రాష్ట్ర డైనమిక్ లీడర్ మన అందరి ప్రియతమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్న జన్మదినం కార్యక్రమాన్ని అమీర్పేట గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య కేజే ప్రసాద్ సీనియర్ నాయకులు ఐతాబాద్ రాజేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల రమేష్ వెంకటేశ్వరగుట్ట అధ్యక్షులు ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్ బాలరాజ్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షఫీ వి రమేష్ గౌడు రాజు గౌడ్ ఉపాధ్యక్షులు యువ నాయకులు గళ్ళ అనిల్ కుమార్ దప్పు రాకేష్ కంది పోచయ్య ఎర్రతుంట సంతోష్ కుమార్ లోకేష్ రెడ్డి దావీద్ వి సురేష్ గౌడ్ పాల్గొనడం జరిగింది జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు తుక్కుగూడ కెఎల్ఆర్ కార్యాలయంలో...



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 8 చిక్కిరి శ్రీకాంత్

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... తెలంగాణ అభివృద్ధిలో ఆ రు గ్యారెంటీలు, త్రిబుల్ ఆర్ , ఫోర్త్ సిటీ ఎంతో దోహదపడుతాయన్నారు.వాటి అమలుకు శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డికి ఆయురారోగ్యాలు, మరింత సేవ చేసే అవకాశం ఇవ్వాలని భగవంతుని కోరుకున్నారు కేఎల్ఆర్ హైడ్రా, మూసీ పునర్జీవం కార్యక్రమాలతో పర్యావరణ పరిరక్షుడిగా మారిన రేవంత్ మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, కృష్ణానాయక్, అందుగుల సత్యనారాయణ, పుట్టగళ్ల జగన్, ఆనంద్ రెడ్డి, రాజు నాయక్, పాండు రంగారెడ్డి, శివగళ్ల యాదయ్య, మహేష్, సుందరయ్య, మహేందర్ కుర్మ, స్వామి, నరసింహ సహా మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆవో సీకో - గరీబీ హఠాహెూ - జల్ పల్లి
## బచావో స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఉద్యోగాలు: కేఎల్ఆర్




ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 8 చిక్కిరి శ్రీకాంత్

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పేదలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. జల్ పల్లి మున్సిపాలిటీలో మైనార్టీ ఛైర్మన్ యూసుఫ్ ఖాద్రీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేఎల్ఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపుతో ఫోర్త్ సిటీలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తుందన్నారు.పేదరికం పోవాలంటే మంచి విద్య - ఉద్యోగం ఉండాలని సూచించారు కిచ్చెన్నగారు.జల్ పల్లి మున్సిపాలిటీ హైదరాబాద్ లో విలీనమైతే రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ అంతా బాగుపడుతుందన్నారు.ఇక్కడి పేదలు, టాక్సులు కట్టలేని పరిస్థితిలో ముస్లింలు ఉన్నారని... అందువల్ల భవిష్యత్ లో పిల్లలను స్కిల్ యూనివర్సిటీలో జాయిన్ చేసి... మంచి ఉద్యోగాలు పొందేలా చేయాలని లక్ష్మారెడ్డి కోరారు. ఆవో - సీకో - గరీబీ హఠాహెూ అన్నారు కేఎల్ఆర్.ఈ సందర్భంగా పేదలకు సహాయం చేస్తున్న యూసుఫ్ ఖాద్రీని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అభినందించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డ్కెరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, యూసుఫ్ పటేల్, కౌన్సిలర్ బుడమల యాదగిరి, నవీన్ గౌడ్, షేక్ ఫజల్, మహమ్మద్ వసీం, మతీన్, ఇస్మాయిల్, సల్మాన్, అర్బల్ బీన్ ఖలీఫా, మహమ్మద్ అక్రమ, రవి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు బొక్క భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రివెంట్ బ్రెస్ట్ క్యాన్సర్ బ్లాక్ ను

## ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 8 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ సమీపంలో చౌహన్ హాస్పిటల్లో ప్రివెంట్ బ్రెస్ట్ క్యాన్సర్ బ్లాక్ ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.


:- మోమోగ్రామ్ సేవలను అందుబాటులోకి తెచ్చినందుకు హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.


:- ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందించాలని యాజమాన్యాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

పలు వివాహ శుభ కార్యాలయంలో పాల్గొన్న

# మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి మరియు కౌశిక్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 8 చిక్కిరి శ్రీకాంత్





రంగారెడ్డి జిల్లాలోని పలు వివాహ శుభ కార్యాలయంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి మేనకోడలి వివాహం బొంగులూరు గేట్ ప్రమిద కన్వెన్షన్ లో జరిగిన ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన యువ నాయకులు కౌశిక్ రెడ్డి మరియు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# క్యాన్సర్ తో బాధపడుతున్న మహిళను పరామర్శించిన

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి




ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 8 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ చౌహాన్ హాస్పిటల్ లో టిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం బీసీ సెల్ సెక్రటరీ రాళ్ల బండి కుమార్ గౌడ్ సోదరి చోహన్ హాస్పటల్లో చికిత్స పొందుతుంది అని తెలిసి పరామర్శించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి . ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకుడు హరి గౌడ్, రాళ్ల బండి కుమార్ గౌడ్, మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏకే ఫౌండేషన్

## చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్









ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జునసాగర్ నియోజకవర్గం: నవంబర్:08

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం పేరూరు గ్రామానికి చెందిన లిపసుల రవీందర్ యాదవ్ -కళమ్మ పుత్రుడు చి''భరత్ యాదవ్ - సాయి మాధురి వివాహ మహోత్సవ కార్యక్రమం హాలియా లోని లక్ష్మి నరసింహ్మా ఫంక్షన్ హాల్ నందు నిర్వహించగా వివాహ వేడుకలో పాల్గొన్ని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్

ఈ కార్యక్రమంలో జానాపాటి సైదులు యాదవ్, మాధానబోయిన వెంకన్న, జానపాటి చిన్న వెంకన్న, షేక్ మబుల్, రావుల రాము యాదవ్, రావుల శేఖర్, బొమ్మపాల జనార్ధన్, రామలింగయ్య యాదవ్, మన్నెం కోటి, మోకారాల అనిల్, లింగాల గోపి మరియు యువత తదితరులు పాల్గొన్నారు

# ఎల్లయ్య కుటుంబానికి సమిష్టి ఫౌండేషన్ సభ్యుల సహకారం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని జైకేసారం గ్రామంలోకీ!!శే .బోదాసు ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ కాలం చేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన వారికి మన వంతు సహాయంగా గ్రామీణ వైద్యులు మైలారం రాజు (ఆర్ఎంపి) సమాచార మేరకు 350 మంది సమిష్టి ఫౌండేషన్ సభ్యుల సహాయంతో 25కేజీల బియ్యం మరియు 10 రకాల నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైలారం రాజు, మాజీ ఉప సర్పంచ్ బండమీది యమునా యాదగిరి, నిమ్మల నాగరాజు గౌడ్, బోదాసు వెంకటయ్య, మైలారం రాము, బోదాసు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగిస్తాం..



మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్.
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఏక్కడ ఎటువంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఉపేక్షించమని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో అక్రమంగా తాత్కాలిక షెడ్ నిర్మించి రోడ్డు స్థలాన్ని అక్రమించుకున్నారని, దానిపై మున్సిపల్ అధికారులు పలుమార్లు చెప్పిన స్థానిక ప్రజా ప్రతినిధి మున్సిపల్ ఉద్యోగులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని వినాయక నిమజ్జనానికి, దుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలకు షెడ్ లను ఏర్పాటు చేసుకున్నారని, నవరాత్రి ఉత్సవాలకు తాత్కాలిక షెడ్ వేసుకోవడం సబబే, కానీ రొడ్డును ఆక్రమించి షెడ్ కట్టుకోవడం సరైనది కాదని కమిషనర్ అయాజ్ అన్నారు. ఫిర్యాదులు వచ్చినాయని, షెడ్ లు పాడవుకుండ పలుమార్లు అవకాశం ఇచ్చామని, తొందర్లోనే షెడ్ ను తొలగిస్తామని ఆయన అన్నారు. నిరాధార ఆరోపణలు చేయకుండా ఆధారాలతో అవినీతి నిరోధక శాఖకు సమాచారం ఇవ్వవచ్చునని, లేదా తన దృష్టికి తీసుకోవచ్చిన చర్య తీసుకుంటానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయనతో టీ. పీ.ఓ శ్రీధర్, టీ పీ ఎస్ ప్రదీప్ కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు..

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు..



ప్రజా గొంతుక /కేసముద్రం/ నవంబర్/ 8

కేసముద్రం మండల కేంద్రంలో ప్రజా నాయకుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, బండారు దయాకర్, మాజీ జెడ్పిటిసి బండారు వెంకన్న, డిసిసి ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల మురళి,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్, మాజీ ఎంపీపీ మల్సూర్,వేముల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సిహెచ్ వసంతరావు, వోలం రమేష్, ఎండి అయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, రమణారెడ్డి, కాకి విజయ, మండల నాయకులు,జిల్లా నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,మాజి వార్డు సభ్యులు యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...



సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు...యాచకులకు ఆహార ప్యాకెట్ల పంపిణీ... ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు ముందుగా కోరుట్ల పట్టణ సాయిబాబా దేవాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరున ప్రత్యేక పూజ అర్చన కార్యక్రమాలు నిర్వహించి నిరుపేదలకు ఆహార ప్యాకెట్లను అందజేశారు అనంతరం కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి భవన్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుని జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ ఉపాధ్యక్షులు నయీమ్ ఎం డి వసీం పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత మ్యాకల నర్సయ్య ఎంబెరీ సత్యనారాయణ చిటిమెల్లి రంజిత్ గుప్త దండవేని వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుప్పాల ప్రభాకర్ తెడ్డు విజయ్ తునికి సాయి రియాజ్ ముల్క ప్రసాద్ జాగిలం భాస్కర్ బద్ది మురళి కడకుంట్ల గంగాధర్ చింత అశోక్ రూపాలత కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని. ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించిన మంచిర్యాల కాంగ్రెస్ నాయకులు
ప్రజా గొంతుకా న్యూస్ మంచిర్యాల శుక్రవారం





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని శాసనసభ్యులు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు. పట్టణంలోని ఐబీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షులు కార్యకర్తలుతొ కలిసి ప్రభుత్వ హాస్పిటల్ లో పేషెంట్లకు , సిబ్బందికి పండ్లను పంపిణీ చేసినారు

# నిత్యం హిందూ దేవాలయాలపై దాడులు, పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

బీజేపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
సంఘటన స్థలాన్ని సందర్శిన మంత్రి వారితో పాటు పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 8 చిక్కిరి శ్రీకాంత్



శంషాబాద్ లోని ఎయిర్పోర్ట్ కాలనీ హనుమాన్ దేవాలయంలో గత మూడు రోజుల క్రితం నవగ్రహ విగ్రహాలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగింది.ఇందులో భాగంగా బీజేపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సందర్శించడం జరిగింది. వారితో పాటు జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, డాక్టర్ ప్రేమ్ రాజు, తోకల శ్రీనివాస్ రెడ్డి, బొక్క వేణుగోపాల్ శ్రీధర్, యువమోర్చ రాష్ట్ర నాయకులు మహేందర్ మల్లారెడ్డి, ప్రతాప్ లచ్చిరెడ్డి శంషాబాద్ నాయకులు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిత్యం హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని, హిందు వ్యతిరేకులకు కొమ్ముకాస్తుందని మండిపడ్డారు. ఇలాగే గతంలో కూడా హైదరాబాద్ లో రెండు మూడు సంఘటనలు జరిగాయని అన్నారు. 80%శాతం ఉన్న హిందువుల సహనాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పరీక్షించవద్దని హెచ్చరించారు.వెంటనే ఈ సంఘటన పై ప్రభుత్వం స్పందించి దుండగులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# పిల్లలమర్రి లో సన్నధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతులు ఐకెపి కేంద్రం లో మద్దతు ధరతో పాటు 500/- బోనస్ పొందాలి.
12,వార్డు కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్,
10 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చింత వెంకన్న



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పిల్లలమర్రి రైతులు సన్న వడ్లను గ్రామంలో ఏర్పాటు చేసిన సన్న ధాన్యం ఐకెపి కేంద్రానికి తీసుకుని వచ్చి కనీస మద్దతు ధర పొందాలని, 500/- బోనస్ కూడ పొందాలని వార్డు కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్,10వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చింత వెంకన్న అన్నారు. శుక్రవారం సాయంత్రం పిల్లలమర్రి లో సన్నధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేస్తుందని అన్నారు. రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫి చేసిందని, ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టిసి బస్సులలో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట 32 వ వార్డు కౌన్సిలర్ జహీర్, దేవాలయ చైర్మన్ తొట్ల సైదులు, మెప్మా సివొ రోజా, ఆర్ పి సునీత, ఐకెపి కేంద్రం నిర్వాహకులు చింతలచెరువు పద్మ, లక్ష్మమ్మ, నాగమణి, వీరమ్మ, యల్లమ్మ, సరిత, సాదక్, దోరపల్లి లింగయ్య, దోరపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికలలో బి.సి లకు అవకాశం కల్పించాలి

బి.సి యువజన సంఘుల తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ
ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



త్వరలో జరిగే పట్టభద్రుల ఉపాధ్యాయ నియోజవర్గాలకు కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీలు బి సి అభ్యర్థులకే కేటాయించాలని శికారి గోపికృష్ణ బి సి యువ జన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లు సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. అన్నీ రాజకీయ పార్టీలు బి సీ వ్యతిరేక వైఖరి మార్చుకోవా లని హెచ్చరించారు. గత అసెంబ్లీ - పార్లమెంట్ ఎన్నిక లలో అన్ని రాజకీయ పార్టీలు అర్థబలం,అంగ బలం అంటూ అగ్రకులాలకు కేటాయించారని అదే పనిగా బీ సీలకు అన్యా యం చేస్తూపోతే సహించేది లేదని అన్నారు.సామాజిక వర్గానికి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు.స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన బి.సి. లకు ఏ రంగంలో కూడా న్యాయం జరగడం లేదన్నారు. రాజకీయంలో బి.సి ల ప్రాతి నిద్యం 14 శాతం దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వార తెలిసిందేనన్నారు.ప్రజా స్వామ్య వ్యవస్థలో 56 శాతం జనాభా గల బి.సి లకు రాజ కీయ రంగంలో 14 శాతం, ఉద్యోగ రంగంలో 9 శాతమే అన్నారు. మన దేశంలో పీడిత కులాలను ఇంకా అణచి వేయడానికి చూస్తున్నార న్నారు.రాజ్యాంగ సవరణ చేపట్టి కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతం కు పెంచాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచుతూ రాజ్యాంగ భద్రత కల్పించి విద్యా,ఉద్యోగ,రిజర్వేషన్ల పై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగిం చాలని కోరారు. బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి.బి సీ ల అభివృద్ధికి ప్రత్యేక స్కీముల ను రూపొందించాలన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టి రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో,ప్రభు త్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీ లను వెంటనే భర్తీ చేయాలన్నా రు. కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కల లో బి.సి.కులాల వారి లెక్కలు సేకరించాలని కోరారు.ఈ డిమాండ్ల పై జాతీయ స్థాయి ఉద్యమం చేపట్టాలని నిర్ణయించనున్నట్లు శికారి గోపి తెలిపారు.

# వెంకటాపూర్ లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

అండర్ 17 వాలీబాల్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో రాణించిన అఫ్రోజ్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



తెలంగాణ రాష్ట్ర పున:నిర్మాణ బాధ్యతను అకుంఠిత దీక్షతో నిర్వహిస్తూ,అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వ రథసారథి సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మరియు కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సూచనలతో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సమర్థ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమంలో తెలంగాణ ముందు వరుసలో ఉండేలా కృషి చేస్తున్న ప్రజా నాయకుడు రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు..అండర్ 17 వాలీబాల్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో రాణించిన ముహమ్మద్ అఫ్రోజ్ ను సీఎం పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్ మరియు కాంగ్రెస్ కుటుంబం కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నబీ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కటుకం రాజేశ్, ఆలయ ధర్మకర్తలు పిట్టల రమేష్, ధ్యాగ రాజిరెడ్డి, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టి బాబు, మాజీ ఎంపిటిసి బర్కము నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ విట్టల రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ధ్యాగ గంగాధర్, ధ్యావనపల్లి గోపి,పిట్టల శ్రీధర్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బక్కన్న, రహిమ్,పిట్టల శ్రీను, సయ్యద్, పడాల రవి, గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు యాకూబ్, వెంకటాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసత్ పాషా,బర్కము లింగన్న,బర్కము,నారాయణ,పిట్టల వెంకటి ,బర్కము వెంకట్ నారాయణ,బర్కము నర్సయ్య,పంబాల వెంకట్ రాములు, బలుసు నారాయణ,బర్కము గంగాధర్,పంబాల వెంకటేశం,ఇస్మాయిల్, పంబాల ప్రవీణ్, నారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నమాల దష్మికను విద్యార్థికి సన్మానం చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు

మహబూబాబాద్ జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం అభినందనీయం %-% అధ్యక్షులు
మంగళపల్లి హుస్సేన్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



తొర్రూర్ డివిజన్, గోపాలగిరి గ్రామం, మహబూబాబాద్ జిల్లా, తెలంగాణలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియరీ స్కూల్ విద్యార్థిని వెన్నమాల దష్మికను జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం సభ్యులు సన్మానించారు. ఆమె ఇటీవలే జరిగిన చెస్ కాంపిటీషన్ పోటీలో జిల్లా స్థాయిలో ఎంపిక కాకపోవడమే కాకుండా, తెలంగాణ రాష్ట్ర స్థాయిలో కూడా ఎంపిక అయింది.వెన్నమాల దష్మికను అభినందిస్తూ జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ అన్నారు, "పేద కుటుంబం నుంచి రావడం, రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం మహబూబాబాద్ జిల్లాకు గర్వకారణమైంది. ఇది విద్యార్థులకు ఆదర్శనీయమైన విజయమని పేర్కొన్నారు."ఇదే సమయంలో, విద్యార్థుల కలలు మరింత సాధించేందుకు కావలసిన ఆర్థిక, రాజకీయ, మరియు స్వచ్ఛంద సేవా సంస్థల సహాయం అవసరమని చెప్పారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల ప్రెసిడెంట్ కొండ్లె ఉమేష్, రాష్ట్ర ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, జనరల్ సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా సభ్యులు నర్కుటి రామారాజు, గార వీరస్వామి, మహేష్, గార రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో సామాజికవేత్త, రక్తదాన సంధాన కర్త, ప్రాణదాత కటుకం గణేష్ కు ఆత్మీయ సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



అంజలి మీడియా గ్రూప్, అందరి టీవీ పదవ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా రత్న- 2024 అవార్డును అందుకున్న సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ ను కోరుట్ల స్వేచ్ఛ సాహిత్య- సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు.జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని సి. ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ:- గత 20 సంవత్సరాల క్రితం ఎవ్వరికి రక్తం అవసరం ఉన్న రక్తం దొరకక, ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభించిన తరువాత రక్తదానంపై యువతతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంతో కోరుట్ల పట్టణంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తం ఇవ్వడానికి యువత ముందుకు వస్తున్నారని వారు పేర్కొన్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద నగరాలలో అవసరం ఉన్నవారికి రక్తాన్ని, రక్తదాతలతో ఇప్పించిన గణేష్ ఎన్నో అవార్డులను తీసుకోవడమే కాకుండా జాతీయస్థాయి సేవారత్న అవార్డును అందుకొని కోరుట్ల పట్టణానికే కీర్తి ప్రతిష్టలు తెచ్చాడని పలువురు కొనియాడారు.అన్ని దానాలకన్నా రక్తదానం గొప్పదని, అత్యవసర సమయంలో రక్తదానం చేస్తే వారి ప్రాణాలను కాపాడవచ్చునని, అదేవిధంగా అత్యవసర సమయంలో యువత ముందుండి ఎంతో మంది ప్రాణాలు కాపాడాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ, సాహిత్య సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాస భూమయ్య, ఉపాధ్యక్షుడు రుద్ర నాగరాజు, సంయుక్త కార్యదర్శి వెంకట నరసయ్య, కార్యవర్గ సభ్యులు భూపెల్లి నగేష్, సుతారి రాములు, ముల్క ప్రసాద్, రాచకొండ పెద్ద దేవయ్య, సాంబారు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ఉనికి కోసం చేయనున్న యాత్ర వల్ల పలితం శూన్యం

కోరుట్ల మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముహమ్మద్ నబి
ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో కోరుట్ల మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నబి మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో తెలంగాణను అన్ని రంగాల్లో సర్వ నాశనం చేసిన బిఆర్ఎస్ పార్టీ వాళ్లు ఇప్పుడు ప్రతిపక్షములో ప్రజలను పాద యాత్రల పేరుతో మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని, కోరుట్ల కల్వకుంట్ల సంజయ్ నవంబర్ 11 న తలపెట్టిన పాదయాత్ర కోరుట్ల నియోజకవర్గాన్ని 15 ఏళ్లుగా ఏలుతూ కమీషన్ల నియోజకవర్గంగా మార్చినందుకన,షుగర్ ఫ్యాక్టరీ గేటుకి ఉరి వేసుకుని చనిపోయి, ఫ్యాక్టరీ తెరచూకొనందుక,బండలింగాపూర్ మండలాన్ని సుందరంగా తీర్చిదిద్దినందుకన,లేక మీ నాన్న నీకు త్యాగం చేసి ఎంఎల్ఏ చేసిన కానీ, మీ కల్వకుంట్ల కుటుంబ పార్టీ ప్రభుత్వం రాక, నీకు మంత్రి పదవి రానందుకన దేనికోసం పాదయాత్ర అనేది అని నబి అన్నారు.. ఈ విధంగా ఉనికి చాటుకునే పనులు మాని, ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రజా ప్రభుత్వంతో పని చేయాలని అన్నారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధ్యాగ గంగాధర్, బర్కము నర్సయ్య, పిట్టల రమేష్,బర్కము చిట్టి బాబు, రసత్ పాషా,ధ్యావనపల్లి గోపి, కటుకం రాజేశ్,పిట్టల శ్రీను, సయ్యద్, మహమ్మద్ నసీర్,పిట్టల శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్

## ములుగు జిల్లా అధ్యక్షుడిగా జిల్లా పరిషత్ సీఈఓ సంపత్ రావు

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు నవంబర్ 8: జిల్లా కేంద్రంలోని, జిల్లా పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులుగా కె.రాజేష్. ఎం.సంతోష్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా టిజిఓ అధ్యక్షుడిగా జడ్పీ సీఈఓ సంపత్ రావు ఎన్నికవగా, అసోసియేట్ అధ్యక్షుడిగా ములుగు ఎంపిడిఓ రామకృష్ణ ఉపాధ్యక్షుడు 1 కొమురయ్య, ఉపాధ్యక్షుడు 2 బి శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు 3 శిరీష, ప్రధాన కార్యదర్శిగా జీవన్ కుమార్, కోశాధికారిగా ప్రకాష్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ డోలి శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీకాంత్, పబ్లిసిటీ సెక్రటరీ ఎండి రఫీక్, ఆఫీస్ సెక్రటరీ రహీమ్, ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యురాలు వస్రా లేజర్ మాధవి శీతల్ మొత్తం 33. మందిని ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం ఎన్నికైన గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ, జిల్లాలో నూతనంగా నియామక మయిన సభ్యులు సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం టి జి ఓ నూతన కమిటి జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. గారికి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మోహన్ రావు, రాష్ట్ర నాయకులు ఉపేందర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, రామారావు, మురళీధర్ రెడ్డి, కిరణ్ కుమార్ లు పాల్గొన్నారు.

# ప్రజల నుంచి పుట్టిన నాయకుడు ప్రజల కోసం బ్రతికే సేవకుడు



ప్రతిక్షణం ప్రజల కోసం పోరాడే సైనికుడు
పడమటి తండా గ్రామంలో సంబరాలు
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 8 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ యువ నాయకులు అందరూ... తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగాగ్రామస్తులందరూ.. ముఖ్యంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు.. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

# డిండిలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.



ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా డిండి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పోలా వెంకటేష్,పొలం లక్ష్మణ్, పోషాలు, పున్న దినేష్, రహీమ్,గుర్రం రాములు, మేకల కాశన్న , బుషిపాక వెంకటయ్య, బాద మోని శ్రీనివాస్ గౌడ్,వావిళ్ళ సలయ్య , ఉమర్ ,కలీం, ఖయ్యూం ,ఖాదర్ ,వేణుగోపాల్ ,మాధవగౌడ్ ,సుధాకర్ శ్రీశైలం,షబ్బీర్,తిరుపతయ్య, అనిల్, కరీం, పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాగి చెట్టు నాటడం జరిగింది



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :

– సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అమ్రాబాద్ మండలంలోని వటవల్లపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ చత్రు నాయక్ ఆధ్వర్యంలో వటవర్లపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాగి చెట్టును నాటడం జరిగిందన్నారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గ్రామ ప్రజలందరూ ఆ భగవంతున్ని కోరడమైనది ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కిన్నెర పాండయ్య,మాజీ సర్పంచులు సర్య నాయక్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ యువ అధ్యక్షులు సాదిక్ సీనియర్ నాయకులు బలరాం వార్డు సభ్యులు రమేష్, మహిళా అధ్యక్షురాలు సుగుణమ్మ శ్రీను, మల్లేష్, రాజు నాయక్, శంకర్ బాలయ్య , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డిసెంబర్ 4న జరిగే నేషనల్ అచీవ్మెంట్ సర్వే 2024 పరీక్షలకు అందరూ విద్యార్థులు సన్నద్ధం చేయాలి.




డీఈవో రాధా కిషన్.
ప్రజాగొంతుక మెదక్ ప్రతినిధి

సివిల్ వర్క్స్, డ్రాప్ బాక్స్ క్లియరెన్స్ గురించి సమావేశంలో వివరించారు ఎంఈఓ లు అందరూ విధిగా ప్రతిరోజు రెండు పాఠశాలలు ఉదయం 9 గంటల వరకు పరిశీలించాలని తెలియజేయడం జరిగింది ప్రతి విద్యార్థికి ఆధార్ నంబర్ వచ్చే విధంగా ఏజెన్సీస్ వారి సహాయంతో కృషి చేయాలని తెలిపారు విద్యార్థులందరికీ క్వాలిటీ అండ్ నాయనమైన విద్య అందే విధంగా కృషి చేయాలని తెలిపారు వితౌట్ ప్రిపరేషన్ టీచర్స్ పాఠ్యాంశాలు బోధించకుండా ప్లాన్ ప్రకారం తరగతిలో టీచర్స్ బోధించే విధంగా కృషి చేయాలని నిర్దేశం చేశారు టీచింగ్ లెర్నింగ్ లెర్నింగ్ ప్రాసెస్ లో అందరు విద్యార్థులు ముఖ్యంగా స్లో లర్నర్స్ ఇన్వాల్వ్ అయ్యేవిధంగా చూడాలని చూడాలని తెలిపారు విద్యార్థికి టెస్ట్ బుక్స్ యూనిఫార్మ్స్ అందే విధంగా చూడాలని తెలిపారు జిల్లా విద్యాశాఖ అధికారి అన్నారు ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు సుదర్శన్ మూర్తి నవీన్ కుమార్ సతీష్ కుమార్ ఏపీఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాసిందేవిపేట గ్రామంలో విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమం



రైతులకు పలు సమస్యల గూర్చి సూచనలు ఇచ్చిన ఏఈ. వెంకటరెడ్డి.
ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు నవంబర్ 8: ములుగు మండలంలోని, కాసిందేవిపేట గ్రామంలో శుక్రవారం విద్యుత్ అధికారులు పొలం బాట కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అంతరాయల గురించి, రైతుల సమస్యల గురించి ఏఈ వెంకట్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. అలాగే 10 మంది రైతులతో తమ మోటర్స్ కి కెపాసిటర్స్ అమర్చింపచేసారు. కెపాసిటర్స్ వల్ల కలిగే సదుపాయాల గురించి వివరించారు. విద్యుత్ కి సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉన్న మా సిబ్బందికి తెలుపాలని, మా సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని, విద్యుత్ ప్రమాదాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ హరీష్, ఎల్ ఐ రాంధన్, లైన్ మన్ జీవన్, ఏ ఎల్ ఎం రాజేశ్వర్ రావు, కట్టర్ గణేష్ మరియు రైతులు వెంకటేశ్వర రావు, పోతిరెడ్డి రంజిత్, తోకల రమేష్, సుంకరి శ్యామ్, మహిపాల్, అజ్మీర రాజు, కన్నెబోయిన మహేందర్, స్వామి రావు, సుధాకర్ రావు, అజ్మీర విజేందర్, అంజద్ పాషా తదితర రైతులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన, మణి

## కులకర్ణి రేవంతన్న సైన్యం శంషాబాద్



ప్రజా గొంతుక/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మునిసిపాలిటీ లోని రేవంతన్న సైన్యం, యువ నాయకుడు మణి కులకర్ణి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఉదయం పుట్టిన రోజు సందర్భంగా రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసింది.ఈ సందర్భంగా మణి కులకర్ణి మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర పున:నిర్మాణ బాధ్యతను అగ్రహరిత దీక్షతో నిర్వహిస్తూ, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతర కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వ రథసారథి, సీఎం రేవంత్ రెడ్డి" అని ప్రశంసించారు.వేడుకలు ఉత్సాహంగా జరిగాయి, మరియు కాంగ్రెస్ యువ నాయకులు, సీఎం రేవంత్ రెడ్డి సమర్థ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అభిప్రాయపడారు.

# బోనపల్లి రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 8



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలో శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి 55 వ జన్మదిన సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు ఒకరికొకరు తినిపించుకొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వైద్యుల ఆదిరెడ్డి మోరే రాజయ్య, మోర శ్రీను, కూరాకుల రాజు, బుగులు రవి, గాదం సదయ్య, పోలపల్లి అశోక్,వైద్యుల వెంకట్ రెడ్డి, మూలగుండ్ల సందీప్ రెడ్డి, గంగాడు సుధాకర్ రెడ్డి, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, కోసరి కట్టన్న, పిట్టల సంజీవయ్య, ఎలమంచి జయపాల్ రెడ్డి, మోర నరేష్ ,భూక్య శ్రీనివాస్, బల్ల రమేష, అల్లే కొమురయ్య, బొడిగ కుమారస్వామి, డాక్టర్ సమ్మయ్య,బోయిన పైడి, బత్తిని కుమారస్వామి, భయగాని రాజు, దూలం చిన్ని, మాదారపు అభిలాష్, మాదారపు చిరంజీవి, కురాకుల సంతోష్ భయగానికి సాంబయ్య ఎలమంచి ఇంద్రారెడ్డి బోనపల్లి చిన్న రాజరెడ్డి మూలగుండ్ల రాజిరెడ్డి మెతుకు సాంబ రెడ్డి మెతుకు ఆదిరెడ్డి, కోసరి సమ్మయ్య, లోకల్ బోయిన రాజు, సామంతుల సురేష్, గోగుల రాజిరెడ్డి, మాదారం సారయ్య , పంగ రాజయ్య, శ్రీను మషిక, భద్రయ్య తిక్క రమేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయ్యాలి

పత్తి పంటకు గిట్టుబాటు ధర క్వింటాకు10 వేల రూపాయలు ఇవ్వాలి
తేమ శాతం పేరుతో రైతులను మోసం చేస్తే ఊరుకునేది లేదు
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ డిమాండ్
ప్రజా గొంతుక నవంబర్ 8 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అవస్థలు పడుతున్నారని ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు పండించిన పంటలకు పత్తి క్వింటాకు 10 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కోనుగోలు విషయం లో తేమ శాతం పేరుతో మిల్లర్లు దోచుకునే విధానాన్ని పునరుద్ధరించి వరి పంట క్వింటాకు 2800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాకపోవడం తో రైతులు పంట మద్దతు ధర రాక దళారుల మోసంతో నష్ట పోతున్నారని అన్నారు. మార్కెట్ లో పంట కోనుగోలు చేయక రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం మార్కెట్ లో ధర లేక పంట నిలువ ఉండిపోతుందని పంటకు మద్దతు ధర కల్పించి మార్కెట్ లో ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని,అన్ని రకాల ధాన్యానికి బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య,కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు,తేజ రమేష్,పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,పోడియం వెంకటేశ్వర్లు,మాలోతు రావూజా,వూకంటి రవికుమార్,గౌరీ నాగేశ్వరరావు,నిమ్మల మధు,ముదిగొండ రాంబాబు డిష్,సోయం వీరస్వామి,దేవేందర్,కుంజా రాంమూర్తి,అమల,బుగ్గా వెంకట నర్సమ్మ,గోపగాని లక్ష్మీ నరసయ్య,బైరు ప్రసాద్,వర్సా శ్రీరాములు,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గంలో అసలు ఏం జరుగుతుంది దళితులపై హత్యలు దాడులు

ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :



నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం పీఏపల్లి మండలంలో పెద గుమ్మడం గ్రామంలో మస్క వెంకటయ్య మాదిగ యువకుని హత్య చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఎమ్మార్పీఎస్ టీజీ రాష్ట్ర అధికార ప్రతినిది ముదిగొండ ఎల్లేష్ మాదిగ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మస్క వెంకటయ్య ను హత్య చేసిన హంతకులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,మస్కా వెంకటయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. దేవరకొండ నియోజకవర్గంలో అత్యధికంగా దళితులపై దాడులు జరుగుతున్న ఏ పార్టీ నాయకుడు ఎందుకు పట్టించుకోవడం లేదు అని దళితులు అంటే అంత చిన్న చూపా దళిత కుటుంబాలను ఎందుకు పరామర్శించడం లేదు నాయకులకు ఎన్నికలు వస్తేనే దళితులు గుర్తుకొస్తారా దళితులకు ఏ అన్యాయం జరిగినా అధికార పార్టీ నాయకులు ప్రతిపక్ష నాయకులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు నియోజకవర్గంలో దళితులపై ఎక్కువగా హత్యలు,దాడులు జరుగుతున్నాయని ప్రభుత్వాన్ని ఖండించారు.ఈ హత్యలు ఇలానే కొనసాగితే నియోజకవర్గంలో మాదిగల మనుగడే లేకుంట పోతుందని అన్నారు,గత నెల 12 నుంచి దేవరకొండ నియోజకవర్గం లో ముగ్గురు మాదిగ యువకులు హత్యకు గురైనారు అని ఆయన అన్నారు, నేటి నుండి నాటి వరకు హత్యలపై సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గంలో మాదిగల ఓట్లు కావాలి కానీ మాదిగల పై దాడులు జరిగిన మాదిగలను హత్య చేసిన ఏ రాజకీయ పార్టీల నాయకులు ఎందుకు పట్టించుకోవడం లేదు కనీసం పరామర్శించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు,ఇలాగే హత్యలు దాడులు జరుగుతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) ఆధ్వర్యంలో ఉచిత బస్సు పాసుల క్యాంప్

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో

రాయప్రోలు గ్రామంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) ఆధ్వర్యంలో ఉచిత బస్సు పాసుల క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ అధ్యక్షుడు పోలమోని మహేష్ ఆధ్వర్యంలో జరిగింది.జిల్లా స్థాయి బస్సు పాసుల కోసం ఎంపిటీసి-1 అచ్చన శ్రీశైలం, 4000 రూపాయలు అందించి, తన చేతుల మీదుగా వికలాంగులకు బస్సు పాసులు అందజేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాదు డిపో-2 నుంచి కటికపల్లి శివరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో దండో రమణ రెడ్డి, నల్ల రమేష్ గౌడ్, మూర్తి, జంగ రేడ్డి, దోర్నాల నర్సింహ్మ, ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షుడు అశాన్నగారి భుజంగరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జేర్కొని రాజు, మండల నాయకులు కానుగుల అబ్బసావులు, పాశం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ నూతన మండల అధ్యక్షునిగా బర్కం మల్లేష్



**జగిత్యాల నియోజకవర్గం పరిధిలోని జగిత్యాల రూరల్ ,అర్బన్** , రాయికల్, సారంగాపూర్, బీర్పూర్ మండలాల అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులను బి ఆర్ ఎస్ జిల్లా ప్రెసిడెంట్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రకటించారు అందులో భాగంగా రాయికల్ మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు బర్కం మల్లేశం ప్రధాన కార్యదర్శి కొండపల్కుల రత్నాకర్ రావు మహిళా అధ్యక్షురాలుగా రాచమడుగు స్పందన ప్రధాన కార్యదర్శిగా పెంద్రం కవిత గా నియమించారు అని తెలపడం జరిగింది.

# ఉస్మానియా మజీద్ నూతన మేనేజ్మెంట్ కమిటీకి గ్రీన్ సిగ్నల్

**ప్రజా గొంతుక న్యూస్, హుజూర్ నగర్**



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం కేంద్రంలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన అసెంబ్లీ ఎస్టిమేషన్ కమిటీ చైర్ పర్సన్,కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి హుజూర్ నగర్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సివిల్ సప్లైశాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం 23 ఆగష్టు 2024 నాడు ముస్లీం మతపెద్దలు యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎంపిక చేసిన హుజూర్ నగర్ ఉస్మానియా మజీద్ నూతన మేనేజ్మెంట్ కమిటీ నియమించాలని మైనార్టీ సోదరులు కోరగా వక్ఫ్ బోర్డు సీఈఓ ఉత్తర్వుల కొరకై లెటర్ హెడ్ ప్రిపేర్ చేయమని పిఆర్వో కు సూచించారు ఈ సందర్భంగా హుజూర్ నగర్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షేక్ సైదా, డీసిసి మాజీ ఉపాధ్యక్షుడు, ఉస్మానియా మజీద్ మాజీ చైర్మన్ షేక్ మన్సూర్ అలీ, హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రజాక్ బాబా, మహమ్మద్ రజాలి బాబా, నవాబ్ జాని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు స్టాంప్ వెండర్ షేక్ జానీ పాషా, ఎలక్ట్రిషన్ బాషా తదితరులు కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి కృతజ్ఞతలు తెలియజేసారు

# ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## పదో వార్డు ఇంచార్జీ చింత వెంకన్న ఆధ్వర్యంలో కేక్ కటింగ్


**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు పిల్లలమర్రిలో కాంగ్రెస్ పార్టీ పదో వార్డు ఇంచార్జ్ చింత వెంకన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుడు సంపూర్ణ ఆయుర్ ఆరోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలయ్యే విధంగా ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో అమలు చేస్తాడని అన్నారు. కులగణన ప్రక్రియను చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 32 వార్డ్ కౌన్సిలర్ జహీర్, వార్డు కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు చంద్ర సైదులు, పిల్లల మర్రి దేవాలయం చైర్మన్ కొట్ల సైదులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి:

## తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కే అనిల్ కుమార్.



ములుగు నవంబర్ 8 : ములుగు జిల్లాలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని, తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న పత్తి మిల్లులను తెలంగాణ రైతు సంఘం ప్రతినిధి బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా మాట్లాడుతూ, పత్తి కొనుగోలు ప్రారంభమై నెల రోజులు దాటుతున్న ప్రభుత్వ రంగ సంస్థ అయిన సీసీఐ ములుగు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు ఒక క్వింటా పత్తికి 1500 నుంచి, 2000 వరకు నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు పెట్టుబడి డబ్బులు అవసరం కోసం మధ్య దళారులకు పత్తిని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు పత్తి రైతులను పట్టించుకోకుండా సీసీఐ కొనుగోలు కేంద్రంలను ఏర్పాట్లు చేయడంలో లోపం జరుగుతుందని, ఇదే అదనుగా భావించిన మధ్య దళారులు రైతులను అందిన కాడికి దోచుకుంటున్నారని, వెంటనే జిల్లాలో సీసీఐ కొనుగోలు కేంద్రంలను ఏర్పాటు చేయాలని, తేమ నాణ్యత ప్రమాణాల పేరుతో సిసిఐ కొనుగోలు చేయకుండా ఉండడం సరికాదని, ప్రభుత్వ మద్దతు ధర రైతులకు దక్కే విధమైనటు వంటి చర్యలు వెంటనే చేపట్టి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వేలూరి దేవేందర్ రెడ్డి, జన్ను దేవేందర్, రత్నం ప్రవీణ్, గుగ్గులోతు రమేష్, అరవింద సంపత్, భూక్య రూప్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# స్నేహితురాలి కూతురు

## వివాహానికి కానుక అందజేత

ప్రజా గొంతుక న్యూస్, బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చున్నపేట మండల కేంద్రంలో 2002-2003 బ్యాచ్ పదో తరగతి వరకు కలిసి చదువుకున్న స్నేహితులు తన స్నేహితురాలు పాతూరి భాగ్యలక్ష్మి కూతురు వివాహం సందర్భంగా అందరూ కలిసి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వివాహం జరుగుతున్న వేడుకల వద్దకు చిన్ననాటి స్నేహితులు రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. అడగకుండానే తన కూతురు వివాహానికి స్నేహితులు చేసిన సహాయాన్ని ఎప్పుడు గుర్తుండిపోతుందని అన్నారు. ఈ సందర్భంగా లక్ష్మి, కవిత, రజిత, బేజారి శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా

## శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

పజా గొంతుక న్యూస్ రాయికల్







జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది.ఆలయ అర్చకులు చెరుకు రాజేశ్వర శర్మ పర్యవేక్షణలో,వేద పండితులు రాంగోపాల్ ఆచార్యులు,జగన్నాథ ఆచార్యుల వేదమంత్రోచరణల మధ్య, భక్తుల భగవాన్ నామస్మరణ నడుమ, మేళతాలాల మధ్య శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా మంగళ హారతులతో ఎదుర్కొని కళ్యాణ మండపంలో కన్నుల పండుగగా కళ్యాణాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి స్వామివారికి ఓడిబియ్యాన్ని సమర్పించారు. ఇట్టి కార్యక్రమానికి కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి,జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అతిథులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అతిథులను ఘనంగా సత్కరించారు. కళ్యాణ అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోలరాజు, మాజీ సర్పంచులు బెజ్జంకి రమాదేవి మోహన్ వాసరి రవి, మాజీ ఉపసర్పంచ్ హరీష్ రావు మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్ ఆలయ కమిటీ సభ్యులు చల్ల రాజేందర్,అయిండ్లేని గంగారెడ్డి,లింబయ్య,గంగారెడ్డి సత్యం గౌడ్,సుధీర్ రెడ్డి,ఏనుగంటి రవి, రమాపతి రావు,సంతోష్,శ్రీనివాస్,జీవన్ రెడ్డి, క్రిష్ణ రెడ్డి,రాయికల్ కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి,మహేందర్, వివిధ పార్టీల నాయకులు రాజేశ్వరరావు గోపి రాజారెడ్డి, మహిపాల్ రెడ్డి,దివాకర్ రెడ్డి, రాజారెడ్డి,మల్లేష్ యాదవ్ మహిళా నాయకురాల్లు స్పందన,కవిత వివిధ గ్రామాల నాయకులు,గ్రామ యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామానికి బీటీ రోడ్డు వెయ్యండి

ప్రజా గొంతుక న్యూస్, బచ్చన్నపేట మండలం

జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డిని ఒక వివాహ వేడుకలో చినరామచర్ల ప్రాంతవాసి అయినటువంటి నర్మిట భరత్ అరవింద్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి మొండికుంట నుంచి చినరామచర్ల ఆ రోడ్డు మీదుగా పోచన్నపేట వరకు బీటి రోడ్డు ను వేయించాలని వారిని కోరడం జరిగింది దీనికి జనగామ ప్రాంత ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.



# ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.ములుగు నవంబర్ 8: గోవిందరావుపేట మండల కేంద్రంలోని, బస్టాండ్ ఆవరణ వద్ద, ఇందిరా గాంధీ విగ్రహం వద్ద గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వేంకటేశ్వర రావు ఆధ్వర్యంలో, తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి జన్మ దినోత్సవం సందర్భంగా, జన్మదిన వేడుకలను నిర్వహించగా, అట్టి వేడుకలకు గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ విచ్చేసి కేకును కట్ చేసి, రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భముగా వెంకటకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని తల్లి సోనియమ్మ ఇస్తే, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బి.ఆర్.ఎస్.పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుని అప్పుల కూబిలోకి నెట్టి వేసిందని అన్నారు. దొరల అహంకార ధోరణితో ప్రశ్నిస్తే, అక్రమ కేసులు పెట్టి, ప్రశ్నించే గొంతుకను నిర్బంధంలోకి నెడుతూ, ప్రజా ధనాన్ని అక్రమంగా దోచుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్న బి.ఆర్.ఎస్. పార్టీని ఎదుర్కొని, అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టించిన కూడా బెదరక బి.ఆర్.ఎస్.పార్టీ అక్రమాలను తన గళం ద్వారా ప్రజలకు తెలిసేలా కాంగ్రెస్ పార్టీని తెలంగాణ గడ్డ మీద అధికారంలోకి తెచ్చిన వీరుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. ప్రజా పాలనను తెలంగాణ రాష్ట్రంలోకి తెచ్చి గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం సచివాలయం ముందు వేసిన కంచేలను తొలగించిన ధీరుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. రైతులకు అండగా నిలుస్తూ, గత ప్రభుత్వాలు చేయలేని రైతు పంట రుణమాఫీ చేసి రైతుల పాలిట దైవంలా నిలిచాడు అని అన్నారు. తల్లి సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్న మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, నిరుద్యోగులకు మెగా డిఎస్సీ, గ్రూప్ పరీక్షలప్రకటించిఉద్యోగాలుభర్తీచేసిన ఘనత రేవంత్ రెడ్డిదే నని అన్నారు. హాస్టల్ యందు ఉంటూ చదువుకుంటున్న విద్యార్థుల కు అండగా నిలబడి 45% డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన ఘనత సిఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. రైతులకు అండగా నిం సందర్భంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రకటించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లను అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాగే సమగ్ర కుటుంబ సర్వే, కుల గణన చేసి అన్ని కులాలకు జనాభా దామాషా ద్వారా రిజర్వేషన్ అందేలా చర్యలు తీసుకుంటు న్నాడని అన్నారు. అలాగే ఈ నెల చివరి వరకు రైతులకు రైతు భరోసా అందించి రైతులకు మరో సారి అండగా నిబడుతున్నాడు అని అన్నారు. ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా బ్రతుకుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి జన్మదినం సందర్భని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## దీపోత్సవంను విజయవంతం చేసిన భక్తులందరికి ధన్యవాదములు



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుకకుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో పవిత్ర కార్తీకమాసంను పురస్కరించుకొని గాజులరామారం కైలాష్ హిల్స్ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి దీపోత్సవం కార్యక్రమం ఈ నెల 2 నుండి 6 వ తేది వరకు వేద పండితుల మంత్రోచ్చారణలు, పీఠాదిపతులు ప్రవచనాలు, నిత్య హెూమాలు, సకల దేవ, దేవుతుల కల్యాణాలు అంగరంగ వైభవంగా సాగాయి. ఈ సందర్భంగా ం నిర్వాహకులు నందు స్వామి మాట్లాడుతూ..కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే గత ఐదు రోజులుగా ఎక్కడ కనివినీ ఎరుగని రీతిలో జరిగిన ఈ కోటి దీపోత్సవం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులకు, అధిరధ మహారదులకు ఆయన ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమాలో పాల్గొన్న భక్తులకు, దీపోత్సవానికి సహాయ సహకారాలు అందించిన స్థల ధాత పగిడి అంజిరెడ్డికి, అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, ప్రతి ఒక్కరికి సకల దేవుళ్ళ, దేవతల ఆశీస్సులు ఎల్లప్పుడు భక్తులపై ఉండాలని ఆయన ఈ సందర్భంగా భగవంతుడిని వేడుకున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలేష్ శర్మ, శివారెడ్డి, సాయిరాం, జీవనిగే రవితేజ శర్మ, చాతం లలిత్ రాజ్, మోహన్ స్వామి, పవన్ శర్మ, రంజిత్ శర్మ, చంద్రిక, తుకారాం తదితరులు పాల్గొన్నారు.